నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
శనివారం 06
ఏప్రిల్ 2024
పేజీలు 8

# ఆదర్శప్రాయులు... బాబుజగ్జీవన్‌రామ్

**- చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన డాక్టర్ పొంగూరు నారాయణ**

**- 10వ డివిజన్‌లో ఘనంగా బాబుజగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు**





**నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్)**స్వాతంత్ర సమరయోధుడు, అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలు ఆచరణీయమని మాజీ మంత్రివర్యులు, నెల్లూరు సిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ తెలియజేశారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని 10 డివిజన్ అరుంధతీయపాలెంలో దళితసంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్ నారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగా కార్యక్రమానికి విచ్చేసిన డాక్టర్ పొంగూరు నారాయణను కార్యక్రమ నిర్వాహకులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య ఫలాలు అన్ని వర్గాల ప్రజలకు అందాలన్న లక్ష్యంతో, సమసమాజ స్థాపన కోసం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన

మిగతా 2లో

# మే 13న తప్పకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలి



**-ఈనెల 14 వరకు ఓటు నమోదుకు అవకాశం**

**--కలెక్టర్ హరినారాయణన్**

**బుచ్చిరెడ్డిపాలెం (మేజర్ న్యూస్ ):** జిల్లాలో మే నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఓటున్న ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం హరినారాయణన్ పిలుపునిచ్చారు. శుక్రవారం బుచ్చి మండలం పెనుబల్లి గ్రామంలోని ఎస్టీ కాలనీలో కలెక్టర్ హరినారాయణన్, జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్ స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటుహక్కుపై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్టీ కాలనీ ఓటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతిఒక్కరూ తప్పనిసరిగా ఓటువేసి ప్రజాస్వామ్య సౌధాన్ని నిర్మించాలన్నారు. స్వేచ్ఛగా, నిజాయితీగా భయం లేకుండా నూరుశాతం ఓటువేయాలన్నారు. ఓటర్లకు అసౌకర్యం కలగకుండా ప్రతి పోలింగ్ కేంద్రంలో తాగునీరు, టెంట్లు, ర్యాంపులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. వికలాంగులు, గర్భిణులకు ఇబ్బంది లేకుండా త్వరగా ఓటు వేసేలా చర్యలు చేపట్టామన్నారు. ప్రతి ఇంట్లో ఓటు ఉన్న వారు తప్పకుండా వారందరూ ఓటు వేయాలన్నారు. సమస్యలు ఏమైనా

మిగతా 2లో




# కామాక్షితాయి సేవలో నెట్రంబాక



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:–** కోవూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నెట్రాంబాక మోహన్ రెడ్డి జొన్నవాడ గ్రామంలో వెలసియున్న శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి అమ్మవార్ల ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏ సందర్భంగా ఆలయ ప్రత్యేక పూజలు అనంతరం తీర్థ ప్రసాదములు అందజేసి ఆశీర్వచనాలు పలికారు. దర్శనం చేసుకుని అక్కడ ప్రచారం మొదలు పెట్టడం జరిగినది,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖర్గే ,సోనియా గాంధీ , రాహుల్ గాంధీ , పీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలారెడ్డి , ధన్యవాదాలు ,మా గురువు నెల్లూరు డీసీసీ అధ్యక్షులు చేవూరు దేవకుమార్ రెడ్డి నాపై నమ్మకంతో కోవూరు నియోజకవర్గం ఎమ్మెల్యే టిక్కెట్ ఇచ్చినందుకు వారికి నా జీవితకాలం రుణపడి ఉంటాను, నాకు ఎమ్మెల్యే టిక్కెట్ రావాలని ప్రార్థించిన స్నేహితులకు, అభిమానులకు పార్టీ నాయకులకు అందరికీ నా ప్రత్యేక ధన్యవాదాలు అని తెలిపారు . ఓటరు మహాసేయుకులకు ఒక వినతి కార్పెట్ రంగానికి సంబంధించిన అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. మంచి వ్యాపారస్తులు పోటీ చేస్తున్నారు ఒక నిరుపేద కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ ఇవ్వడం శుభ పరిణామం . మీ అమూల్యమైన ఓటు నాకు వేసి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించవలసినదిగా కోరుతున్నాను. అలాగే పై కార్యక్రమంలో నెల్లూరు డీసీసీ ఉపాధ్యక్షులు మల్లీ కిషోర్ రెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ పప్పర్తి గణేష్ బాబు, బుచ్చి మండలాధ్యక్షులు బిట్టా కిషోర్ , జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి %+%, మహేష్, బుచ్చి మహిళా అధ్యక్షురాలు నూర్ జహాన్, మహిళా నెల్లూరు నగర మహిళా అధ్యక్షురాలు మంజుల, జిల్లా యస్ సి సెల్ అధ్యక్షులు మోహన్ , యస్ టి సెల్ అధ్యక్షులు, కోవూరు పట్టన అధ్యక్షులు శ్రీరాములు బుజ్జం సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఆర్,ఎస్,ఆర్ ఇంజనీరింగ్ కళాశాల 16 వార్షికోత్సవం.



**బోగోలు మేజర్ న్యూస్:–**బోగోలు మండలంలోనీ రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో 16'వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి వి ఎన్ రెడ్డి తెలిపారు. వారు మాట్లాడుతూ ఈ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా విక్రమ సింహపురి యూనివర్సిటీ నెల్లూరు వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ జిఎం సుందరవల్లి, గెస్ట్ ఆఫ్ ఆనర్స్ గా డాక్టర్ సి.హెచ్ ప్రదీప్ రెడ్డి, డీన్ ఆఫ్ విఐటి అమరావతి, మరియు శ్రీమతి అనురాధ తోట, సీఈవో ది బ్లాక్ బగ్స్ ఇంజనీర్స్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ వారు పాల్గొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మొదటగా ప్రిన్సిపల్ ప్రస్తుత అకడమిక్ ఇయర్ రిపోర్టును ప్రజెంట్ చేశారు. తర్వాత ప్లేస్మెంట్ అధికారి ప్లేస్మెంట్ రిపోర్టు ప్రజెంట్ చేశారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ బీటెక్ విద్యార్థిని విద్యార్థులకు దేశంలో గాని విదేశాలలో గాని వారికి గల ఉద్యోగ అవకాశాలు, ఉన్నత విద్యలో గల అవకాశాలు, సాంకేతిక విద్యలో గల పరిశోధన కేంద్రాలు గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. తదనంతర అలుముని విద్యార్థులకు గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్స్ ను ఓవరాల్ అకడమిక్ సెమిస్టర్స్ లో ప్రథమ, ద్వితీయ మరియు తృతీయ స్థానాలను సాధించిన విద్యార్థులకు బ్రాంచ్ వైస్ అందజేశారు. తర్వాత అన్ని బ్రాంచీలలో తరగతి వైస్ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను పొందిన ప్రస్తుత విద్యార్థిని విద్యార్థులకు నగదు బహుమతులను అందజేశారు. అలాగే ప్రస్తుత అకడమిక్ ఇయర్లో ఫైనల్ ఇయర్ విద్యార్థిని విద్యార్థులలో బెస్ట్ అవుట్ గోయింగ్ స్టూడెంట్స్ గా ఎంపిక చేసిన కె .తిరుపతి (సి. ఎస్.ఇ) మరియు ఆర్. పూజిత (ఈ,సీ,ఈ) వారికి బహుమతులను అందజేశారు. తదనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి ఆర్ వి రమణారెడ్డి అన్ని విభాగాల అధిపతులు అధ్యాపకులు తల్లిదండ్రులు శ్రేయోభిలాషులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అణగారిన వర్గాల పోరాట యోధుడు జగ్జీవన్ రామ్



**వరికుంటపాడు మేజర్ న్యూస్ :**అణగారిన వర్గాల పోరాట యోధుడు బాబు జగ్జీవన్ రామ్ అని టిడిపి మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు తాతపూడి లాబాను, మాజీ జెడ్పిటిసి నూనె ప్రసాద్ లు అన్నారు. శుక్రవారం బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని వరికుంటపాడు స్థానిక టిడిపి కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధుడు సంఘ సంస్కర్త, రాజకీయవేత్త బాబు జగ్జీవన్ రామ్ అన్నారు. బీహార్ లోని వెనుకబడిన వర్గాలనుంచి వచ్చాడని భారత పార్లమెంటులో 40 ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించాడని తెలిపారు 1937లో బీహార్ శాసనసభకు ఎన్నికైనట్లు చెప్పారు. గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించాడని తెలిపారు. 1946లో జవహర్‌లాల్ నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వంలో అతి పిన్న వయస్సులోనే మంత్రిగా జగ్జీవన్ బాధ్యతలు చేపట్టాడని తెలిపారు. హరిత విప్లవం, భారత వ్యవసాయాన్ని ఆధునీకరించడంలో అతను అందించిన సహకారం మరవలేనిది అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పోలుబోయిన శ్రీకాంత్ యాదవ్ ,మాజీ ఎంపిటిసి ఆరోన్, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కోనిగిపోగు వెంగయ్య, రాష్ట్ర క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు చేవూరి సుకుమార్ , బీసీ సెల్ అధ్యక్షులు కొండల యాదవ్, గ్రామ కమిటీ అధ్యక్షులు వెంగళరావు, అంతోని , బూత్ ఇన్చార్జిలు పొద మాధవ, వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు మాజీ మండల కన్వీనర్ అంద్రా బాల గురువారెడ్డి, శివరామిరెడ్డి, తాతపూడి డేవిడ్,తెల్ల గొర్ల వెంకటయ్య, నూతలపాటి వెంకటనారాయణ, మాలకొండ రాయుడు లు పాల్గొన్నారు.

# బాబు జగజ్జీవన్ రాం సేవలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి

## మేయర్ శ్రీమతి స్రవంతిజయవర్ధన్



**నెల్లూరు కార్పొరేషన్( మేజర్ న్యూస్..).** మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రాం 116వ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం నెల్లూరు నగర పాలక సంస్థ ఆవరణలో బాబు జగజ్జీవన్ రాం చిత్రపటానికి మేయర్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ స్వతంత్ర సమరంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జగజ్జీవన్ రాం ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. స్వాతంత్రానంతర భారత ప్రభుత్వంలో కేంద్ర మంత్రిగా వివిధ శాఖలలో అత్యున్నత ప్రతిభ కనబరిచి దళితుల అభ్యున్నతికి విశేషంగా కృషి చేశారని మేయర్ కొనియాడారు. అంటరానితనం నిర్మూలనతో పాటు గాంధీ మహాత్ముడు చేపట్టిన సత్యాగ్రహం, శాసనోల్లంఘన ఉద్యమం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్నారని మేయర్ పేర్కొన్నారు. నేటి యువత బాబు జగజీవన్ రామ్ ను ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని హితవు కోరారు

# ఆదర్శప్రాయులు... బాబుజగ్జీవన్‌రామ్

గొప్ప సంఘ సంస్కర్త బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. బాబు జగ్జీవన్‌రామ్ త్యాగాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు సమసమాజ స్థాపనలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. గొప్ప పరిపాలనాదక్షుడు జగ్జీవన్‌రాం అని, ఆయన ఏ శాఖలో పనిచేసినా ఆ శాఖకు వన్నె తెచ్చారని అభినందించారు. బాబుజగ్జీవన్‌రామ్ కేంద్ర మంత్రివర్గంలో ఒక్క ఆర్థిక శాఖ మినహాయించి మిగిలిన ప్రధాన శాఖలన్నీ నిర్వర్తించారని కొనియాడారు. కేంద్ర కార్మిక శాఖామంత్రిగా పనిచేసిన సమయంలో కార్మికుల హక్కుల పరిరక్షణకు, కార్మికుల ఉద్యోగ భద్రతకు కృషి చేశారన్నారు. బాబు జగ్జీవన్ రామ్ ఒక సామాన్యమైన పేద కుటుంబంలో జన్మించి దేశానికే ఉప ప్రధానిగా పనిచేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. కార్మిక, వ్యవసాయ శాఖ మంత్రిగా అనేక సంస్కరణలు తీసుకొని వచ్చి దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు. సమాజంలో ప్రతిఒక్కరికి ప్రభుత్వ ఫలాలు అందాలని, వెనుకబడిన వర్గాల వారు ఆనందంగా జీవించాలని, వారి అభ్యున్నతి కోసం కృషి చేసిన గొప్ప మహనీయులు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ అని తెలియజేశారు. జగ్జీవన్‌రామ్‌ని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ సమసమాజ స్థాపనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్‌యాదవ్, టీడీపీ యువత అధ్యక్షులు తిరుమలనాయుడు, దళిత సంఘాల నాయకులు బల్లాల రమేష్, వెంకటేశ్వర్లు, వెంకట్రావ్, పెంచలయ్య, క్లస్టర్ ఇన్‌చార్జ్ కువ్వారపు బాలాజీ, టీడీపీ ముఖ్యనేతలు పాల్గొన్నారు.

## మే 13న తప్పకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలి

ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఓటర్ల ఓటు ఏ పోలింగ్ కేంద్రంలో వుందో తెలిపేలా అధికారులు ఓటర్ల ఇళ్లకు వెళ్లి స్లిప్పులు అందిస్తారన్నారు. ఈ సందర్భంగా యువతతో మాట్లాడి ఓటు లేని వారు ఈనెల 14 వరకు ఓటు నమోదు చేసుకునే అవకాశం వుందని, ఇంకా ఓటరుగా నమోదుకాని వారు తప్పకుండా ఓటును నమోదు చేసుకోవాలని సూచించారు. యువత, వృద్ధులతో మాట్లాడి ఓటు గొప్పతనాన్ని, వినియోగించుకోవాల్సిన ఆవశ్యకతను కలెక్టర్ వివరించారు.

**సెల్ఫీబూత్ ఏర్పాటు**

పెనుబల్లి ఎస్టీకాలనీలోని పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు అవగాహన కల్పించేందుకు ఓటరు సెల్ఫీబూత్‌ను వృద్ధులతో కలిసి కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఓటర్లతో కలెక్టర్ ఫొటోలు దిగి ఓటహక్కుపై అవగాహన కల్పించారు. ప్రతిఒక్కరూ తప్పకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

## అణగారిన వర్గాల గొంతుక బాబు జగ్జీవన్ రామ్



**వరికుంటపాడు మేజర్ న్యూస్ :**సమ సమాజ స్థాపన కోసం కృషి చేసిన మహనీయులు పేదల అణగారిన వర్గాల కోసం పోరాటం చేసిన ధీరుడు భారత తొలి ఉప ప్రధానిహోడాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని ఎంపీడీవో వెంకటకృష్ణ కుమారి కొనియాడారు. ఈ సందర్భంగా వరికుంటపాడు మండల పరిషత్ కార్యాలయంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఎంపీడీవో వెంకటకృష్ణ కుమారి మాట్లాడుతూ దళిత వర్గాల హాక్కుల కోసం పరితపించిన మహనీయులు జగ్జీవన్ రామ్ అన్నారు. అయన ఆశయాల సాధన కోసం యువత ముందుకు రావాలని కోరారు.

## విశ్రాంత ఉద్యోగుల ఆధ్వర్యంలో జగ్జీవన్ రాం జయంతి వేడుకలు.

**పొదలకూరు (సూర్య) మేజర్ న్యూస్** విశ్రాంత ఉద్యోగుల సంఘం పొదలకూరు శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం బాబు జగ్జీవన్ రాం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత జగ్జీవన్ రాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పలువురు విశ్రాంత ఉద్యోగులు జగ్జీవన్ రాం జీవిత చరిత్ర గురించి మాట్లాడారు.. స్వాతంత్ర్య సమరయోధుడుగా, సంఘ సంస్కర్తగా, దేశ ఉప ప్రధానిగా, సుమారు ముప్పై ఏళ్ల పాటు వివిధ శాఖల కేంద్రమంత్రి గా ఆయన చేసిన సేవల గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆ శాఖ అధ్యక్షులు కె కోటేశ్వరరావు, గౌరవాధ్యక్షులు షేక్ మస్తాన్ సాహెబ్, కార్యదర్శి కెఎల్ నారాయణ, కోశాధికారి యు మస్తానయ్య, సభ్యులు కె వెంకట కృష్ణయ్య, జి నారాయణ రెడ్డి, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కలిగిరిలో ఘనంగా బాబు జగజ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు



**మేజర్ న్యూస్ ( కలిగిరి ):::**:ప్రముఖ స్వాతంత్ర సమర యోధుడు, సంఘ సంస్కర్త, భారత ఉప ప్రధాని డా"బాబు జగజ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా కలిగిరి మండలం %వీ=ూ% మండల అధ్యక్షులు నందిపోగు వెంగళరావు మాదిగ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు..

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక గొప్ప రాజకీయ నాయకుడు, పోరాట యోధుడు, సంఘ సంస్కర్త అయిన డా "బాబు జగజ్జీవన్ రామ్ బీహార్ లోని వెనుకబడిన సామాజిక వర్గం నుంచి వచ్చి భారత పార్లమెంట్ లో 40సంవత్సరాల పాటు వివిధ పదవులతో పాటు భారత్ దేశ ఉప ప్రధాని గా కూడా సేవాలాందించాడని కొనియాడారు..ఈ కార్యక్రమం లో %మీఖీ% మండల అధ్యక్షులు ఐమూరి మోజెస్ మాదిగ, %వీ=ూ% సీనియర్ నాయకులు ఐమూరి శాంసన్ మాదిగ, %మీ=ూ% నాయకులు తుమ్మూరి చిన్నా మాదిగ %వీ=ూ-మీ=ూ-మీఖీ% నాయకులు పేమల మాల్యాద్రి, ఎలికా మాలకొండయ్య, కండె రాజయ్య, బొర్రా వెంకటేశ్వర్లు,కూనిపోగు నాగేశ్వరావు, పందల శ్రీనివాసులు,ఐమూరి సలోమాన్ రాజు,కావలి వేంకటాద్రి, శ్రీరామ్ కొండలరావు,కర్రా శాంయేలు, నందిపోగు మహేష్, తుమ్మూరి సుధీర్, గోసాల మహేంద్ర, గోసాల కార్తీక్, నందిపోగు నవీన్,గోసాల నరసింహ,తుమ్మూరి అభిషేక్, గోసాల రామ్ చరణ్,తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా బాబు జగ్జీవన్ రాం జయంతి వేడుకలు



**ఉదయగిరి మేజర్ న్యూస్.** ఉదయగిరి స్థానిక పాత బస్టాండ్ నందు శుక్రవారం బాబు జగ్జీవన్ రామ్ 116జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బాబు జగ్జీవన్ రాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వైఎస్ ఆర్ సీపీ మండల కన్వీనర్ గానుగపెంట ఓబుళరెడ్డి మాట్లాడుతూ అణ గారిన వర్గాల అభ్యుదయానికి కృషిచేసిన సంఘసంస్కర్త,భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రాం అన్నారు. దేశ స్వాతంత్ర ఫలాలు అన్ని వర్గాలకు అందేలాగా సమ సమాజ స్థాపన కోసం పాటుపడిన నేతగా వర్ణించారు. ఉప ప్రధానిగా ఆయన సేవలు మరువలేనివి అన్నారు. ఆయన జయంతిని జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ అధ్యక్షులు మూలే వినయకుమారరెడ్డి మాజీ సర్పంచ్ మూలే సుబ్బారెడ్డి వక్స్ బోర్డు డైరెక్టర్ గడియాల్చి ఎసదాని అశోక్ కుమార్ స్రామ్రాట్ సలీం ఉప్పుటూరి శ్రీను ఉప్పుటూరి రమణ బాషా గొల్లపల్లి తిరుపతి గురవయ్య ఇత్తడి రమణ తదితరులు పాల్గొన్నారు.

### "గండికోట"కు ఉగాది సత్కారం



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:-** తెలుగు భాషలోని సౌందర్యాన్ని, మాధుర్యాన్ని బడి పిల్లలకు అందిస్తూ సాహితీ ప్రయాణం సాగిస్తున్న బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ రామచంద్రాపురం ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు, సాహితీవేత్త గండికోట సుధీర్ కుమార్ ను సత్కరించారు. శతాధిక జాతీయ ఉగాది కవి సమ్మేళనం సందర్భంగా వెంకటాచలం ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రంలో శుక్రవారం జరిగిన ఉగాది ఉత్సవం కార్యక్రమంలో డైరెక్టర్ మాడభూషి సంపత్ కుమార్ సత్కరించి అభినందించారు.

# ఓటు ద్వారా ఎమ్మెల్యే గా ఒక్క అవకాశం ఇవ్వండి-కాకర్ల



**సీతారాంపురం మేజర్ న్యూస్** సీతారాంపురం మండలంలోని 14 పంచాయతీల ప్రజలు జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు వేసి ఒక్కసారి తనకు ఎమ్మెల్యే అవకాశం ఇస్తే అభివృద్ధి ఎలా ఉంటుందో సీతారాంపురం మండల ప్రజలకు అర్థమయ్యేలా చేస్తానని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ తెలిపారు. శుక్రవారం నాడు గుండుపల్లి, పబ్బులేటిపల్లి, పంచాయతీలలో ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ కి ఓటు వేయాలని ,తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోని ఓటర్లకు వివరించారు. ఈ సందర్భంగా కాకర్ల సురేష్ మాట్లాడుతూ రాజకీయాలలో 40 ఇయర్స్ ఇండస్ట్రీ అని చెప్పుకుని తిరిగే మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఏ ఒక్కరికైనా ఆర్థిక సహాయం చేశాడా అని ప్రశ్నించారు. తాను రాజకీయాల్లోకి వచ్చి ఒక సంవత్సరాలు అయినప్పటికీ నియోజకవర్గంలో ప్రత్యక్షంగా 20 వేల కుటుంబాలకు పరోక్షంగా పదివేల కుటుంబాలకు ఆర్థిక సహాయం, వైద్య సహాయం, జీవనోపాధి సహాయం, అన్నదాన కార్యక్రమాలు, మంచినీటి చలివేంద్రాలను ఏర్పాటు చేసి ఉదయగిరి నియోజకవర్గ ప్రజల మనసును గెలిచానని తెలిపారు. సంపాదించిన సొమ్ము ను పదిమందికి పంచి దానం చేసే తాను గొప్ప వాడినో, లేక రాజకీయాలను అడ్డం పెట్టుకొని డబ్బు సంపాదించి దాచుకునే మేకపాటి రాజగోపాల్ రెడ్డి గొప్పవాడో రానున్న ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలే ఓటు ద్వారా తెలియ జేస్తారని తెలిపారు. సొంత మండలం నందవరం తారు రోడ్డు వేయలేని మేకపాటి సోదరులు పరాయి నియోజకవర్గం ఉదయగిరి ఏమి అభివృద్ధి చేస్తారని ప్రశ్నించారు. రోజుకో సమస్య సృష్టించి ఎన్నికల్లో వైసిపి నాయకులు గెలవాలని చూస్తున్నారని తెలిపారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి వాలంటీర్ ఉద్యోగులకు రాజకీయ రంగు అంటించ కుండా చట్ట భద్రత కల్పించి రాజకీయాలకు అతీతంగా వారికి జీతభత్యాలు ఇచ్చి ఉంటే ఈరోజు రాష్ట్రంలో వాలంటీర్లకు ఇలాంటి సమస్య వచ్చేది కాదని తెలిపారు. తాము వాలంటీర్లకు వ్యతిరేకం కాదని అధికారంలోకి వచ్చిన వెంటనే వాలంటీర్ల ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని చెప్పారు. మండల ప్రజలు ఒక్కసారి తనకు మద్దతు పలికి తెలుగుదేశం పార్టీకి మంచి మెజారిటీ ఇస్తే ప్రతి ఒక్కరిని కంటికి రెప్పలా కాపాడుకుంటూ అన్నివేళలా అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం బాబు జగజ్జీవన్ రావు చిత్రపటానికి పూలమాలవేసి ఆయన చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ భోగినేని కాశీ రావు,మండల తెలుగుదేశం పార్టీ నాయకులు చింతల శీను, కప్పా ప్రభాకర్ రాజు, సీతారామపురం సర్పంచ్ కొడవటి కంటి భాగ్య కుమారి ,వెంగళ శెట్టి వెంకటేశ్వర్లు, మొత్తం శెట్టి చెన్నకేశవులు,మాజీ జెడ్పిటిసి సభ్యురాలు కలివేల జ్యోతి, మాజీ మండల ఉపాధ్యక్షులు సోమనబోయిన రాజశేఖర్, ఎంపిటిసి సభ్యురాలు తమ్మిశెట్టి లక్ష్మి, ముత్తూరు వెంకటసుబ్బయ్య, మద్దినేని ఆదయ్య,గాజులపల్లి చంద్రారెడ్డి,ఎస్సీ సెల్ నాయకులు జాషువా, ఇజ్రాయిల్, దేవర వెంకటేశ్వర్లు, తోట మనోజ్ , పెద్ద గౌస్, జయరాములు, తదితరులు పాల్గొన్నారు.

# కాకర్ల కారుకుతల కూస్తే ఖబర్దార్



### మండల కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బారెడ్డి

**సీతారామపురం మేజర్ న్యూస్** ఎన్నికల్లో ఎలా గల గెలవాలని రోజుకో వేషం వేసుకొని సీతారాంపురం మండలంలో తిరుగుతున్న తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కాకర్ల సురేష్ మేకపాటి సోదరులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఖబర్దార్ అని హెచ్చరించారు. సీతారాంపురం లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూఉదయగిరి నియోజకవర్గం లో టీ డీ పి అభ్యర్థి కాకర్ల సురేష్ కి డిపాజిట్లు దక్కే పరిస్థితి లేదని మేకపాటి రాజగోపాల్ రెడ్డి 40 వేల పై చిలుకు మెజారిటీతో గెలుపు తథ్యం అని తెలిపారు.ఉదయగిరి నియోజకవర్గం లోని మారుమూల ప్రాంతాలలో మేకపాటి వారు చేసిన అభివృద్ధి నియోజకవర్గ ప్రజలకు తెలుసన్నారు.నియోజకవర్గానికి ఏమి చేశాడని కాకర్ల ను ప్రజలు నమ్మి ఎలా ఓట్లు వేస్తారన్నారు. ఇంటింటా ప్రచారానికి ప్రజలను డబ్బులు ఇచ్చి తోలుకొనే నాయకుడు కాకర్ల అని, డబ్బులు ఇచ్చి డబ్బాలు కొట్టించుకునే నాయకుడు కాకర్ల ని ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ అనుభవం గల మేకపాటి సోదరుల ముందు నువ్వు గడ్డి పూసతో సమానం అన్నారు. ప్రజలంతా వైసీపీ వైపు ఉన్నారని గుర్తు చేశారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ ఫలాలే వైసీపీ అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి గెలుపుకు నాంది అన్నారు. మేకపాటి గెలుపును ఆపటం ఎవరు వల్ల సాధ్యం కాదని బహుటంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో...సొసైటీ అధ్యక్షుడుగోరంట్ల తిరుపాలు,మాజీ సొసైటీ అధ్యక్షులు పాణెం రమణయ్య,మండల ఉపాధ్యక్షుడు బసిరెడ్డి కృష్ణారెడ్డి, జె సి ఎస్ కన్వీనర్ బాలినేని మాబయ్య, అయ్యవారిపల్లి సర్పంచ్ దుర్గయ్య, మండల ప్రధాన కార్యదర్శి ఓబులేష్, ఉప పంచాయతీ సర్పంచ్ కర్ర ప్రకాష్, బిట్ వన్ కన్వీనర్ మౌలాలి, బిట్టు 2 సచివాల కన్వీనర్ రమణయ్య, వార్డ్ మెంబర్ జైపాల్, సచివాలయ బూత్ కమిటీ కన్వీనర్ దేవ శెట్టి కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి ఎన్నికల ప్రచారాన్ని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి తో కలసి ప్రచారాన్ని ప్రారంభించి కావ్య.

### మీ గెలుపు మా బాధ్యత మహిళలు నీరాజనాలు.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో శుక్రవారం స్థానిక 11వ వార్డులో నెల్లూరు తెలుగుదేశం పార్టీ ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితోకలసి కావలి నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి ప్రచారాన్ని ప్రారంభించారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థులకు అంబేద్కర్ నగర్ వాసులు ఆశీర్వదించి మీ గెలుపు మా బాధ్యత అని ముక్తకంఠంతో తెలిపారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని కావలి తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ అభ్యర్థి కావ్య 11వ వార్డు ఇంటింటికి తిరుగుతూఅక్క, చెల్లెమ్మలను పరిచయం చేస్తూ ఉన్నప్పుడు అక్క చెల్లెమ్మలు ఆశీర్వాదాలు అందించారు. అనంతరం ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించి ప్రతి ఇంట్లో ఇద్దరు నేతలకు అపూర్వ ఆదరణ లభించింది. మహిళలు వేమిరెడ్డిని ఉద్దేశించి మాట్లాడుతూ, విద్యాప్రదాత గ్రామీణ ప్రాంతాల్లో వందలాది మందికి తాగడానికి మంచి నీరు అందించిన భగీరథుడు, గుప్తదానాలు చేసే బోలా శంకరుడు, అంటూ కావ్య తో మహిళలు తెలపడం విశేషం. అనంతరం వారు మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన రోజు నుండి మహిళలకు ఆర్టీసీలో ప్రయాణం ఉచితంగా అలాగే ప్రతి నెల 1500 రూపాయలు ఆడబిడ్డ నిధి కింద ఏ డానికి మూడు వంటగ్యాస్ సిలిండర్లుఉచితం అని తెలుగుదేశం మేనిఫెస్టో వివరించడం జరిగింది. తల్లికి వందనం పేరుతో బిడ్డలను చదివించుకోవాలని తల్లిదండ్రులు ఎంతమంది బిడ్డలు ఉంటే అంతమందికి 15వేల వంతున తల్లికి వందనం పేరుతో ప్రభుత్వం ప్రయోజనం అందిస్తున్న అందిస్తుందని తెలిపారు. పెరిగిన ధరలు, పన్నుల భారం స్థానిక నేతలు దౌర్జన్యాలు ప్రస్తావిస్తూ మీ ఓటు సైకిల్ గుర్తుకు వేసి అఖండం మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. తెలుగుదేశం పార్టీ ,జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదంగా జరిగించారు.

### బాబు జగజీవన్ రామ్ కు నివాళులర్పించిన కాటంరెడ్డి.



**కావలి మేజర్ న్యూస్:** జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా కావలి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో కాని కాటిసీ బస్టాండ్ దగ్గర ఉన్న బాబు జగజ్జీవన్ రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాటంరెడ్డి మాట్లాడుతూ, స్వాతంత్ర సమరయోధుడు సంఘసంస్కర్త రాజకీయ వేత్త భారత పార్లమెంటులో 47ల పాటు వివిధ మంత్రి పదవులు సుదీర్ఘంగా నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా తన విధులను నిర్వహించారని తెలిపారు .1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డీసెట్స్ క్లాసెస్ అనే సంస్థను స్థాపించి కీలక పాత్రను పోషించారని ఆయన సేవలో ఎన్నటికీ మరిచిపోరాదని తెలిపారు. కార్యక్రమంలో ఆయన వెంట ఆయన అభిమానులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బాబు జగజ్జీవన్ రావు జన్మదిన వేడుకలు పాల్గొన్న వేమిరెడ్డి.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నెల్లూరు జిల్లా ఎంపీ అభ్యర్థి ప్రభాకర్ రెడ్డి తో కలిసి కావలి అసెంబ్లీ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, స్వతంత్ర సమరయోధుడు సంఘసంస్కర్త మరియు రాజకీయ వేత్త భారత పార్లమెంటులో 40 సంవత్సరముల పాటు వివిధ మంత్రి పదవులను నిర్వహించడమే కాకుండా దేశ ఉప ప్రధానిగా తన విధులు సమర్ధవంతంగా నిర్వహించారని వారు తెలిపారు. అంతేకాకుండా అంటరానితనాన్ని నిర్మూలించారని ఆయన తెలిపారు. ఆయనని మార్గదర్శకంగా మనమందరం కూడా ఆయన త్రోవలో నడవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగజ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

### - ఎస్సీ సెల్ నేతలు ప్రసాద్ , మాతంగి కృష్ణ

### - టిడిపి కార్యాలయంలో ఘనంగా జయంతి వేడుకలు



**నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్)**బాబు జగజ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి చేయాలని టిడిపి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కాకి ప్రసాద్, రాష్ట్ర అధికార ప్రతినిధి మాతంగి కృష్ణ పేర్కొన్నారు. బాబు జగజ్జీవన్ రామ్ 116వ జయంతిని పురస్కరించుకొని గురువారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో దళితులపై హత్యలు, అత్యాచారాలు దాడులు ఎక్కువయ్యాయన్నారు. అదేవిధంగా సంక్షేమ పథకాలు పూర్తిగా రద్దు చేశారన్నారు. దళితులకు వైసీపీ ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించి తెలుగుదేశ ప్రభుత్వాన్ని తీసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉయ్యాల జగన్ కిషోర్ , శైలేంద్ర బాబు ,మహేష్ ,దారామల్లి ,ఏలూరు భరత్ కుమార్ ,ఎర్రన్న ,మురళి , వంగలపూడి శివయ్య పాల్గొన్నారు.

## తెలుగుదేశం ప్రధాన కార్యాలయం నందు ఘనంగా బాబు జగ్జీవన్ రాం జయంతి వేడుకలు



**వింజమూరు మేజర్ న్యూస్**

వింజమూరు లోని.తెలుగుదేశం ప్రధాన పార్టీ కార్యాలయము నందు బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బాబు జగ్జీవన్ రాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా సీనియర్ నాయకులు కాకర్ల వెంకట్ మాట్లాడుతూ అణ గారిన వర్గాల అభ్యుదయానికి కృషిచేసిన సంఘసంస్కర్త,భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రాం అన్నారు. దేశ స్వాతంత్ర ఫలాలు అన్ని వర్గాలకు అందేలాగా సమ సమాజ స్థాపన కోసం పాటుపడిన నేతగా వర్ణించారు. ఉప ప్రధానిగా ఆయన సేవలు మరువలేనివి అన్నారు. ఆయన జయంతిని జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కాకర్ల వెంకట్ గారితో పాటు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## జల రవాణాకు ప్రాధాన్యత ఇవ్వండి -పోర్టు సి ఓ ఓ రాజన్ బాబు వెల్లడి.

**ముత్తుకూరు ఏప్రిల్ 5 (మేజర్ న్యూస్)** భారతదేశంలో జల రవాణాలో అత్యంత ప్రాముఖ్యత నెలకుంటుంది అని సి ఓ ఓ రాజన్ బాబు వెల్లడించారు.శుక్రవారం 61వ జాతీయ సముద్రయాన దినోత్సవం సందర్భంగా అదాని కష్టపట్నంపోర్ట్ లో మెరైన్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సి ఓ ఓ రాజన్ బాబు మాట్లాడుతూ జల రవాణాకు ప్రత్యేకత ప్రాధాన్యత కలిగి ఖండాంతరాలు దాటి జల మార్గం ద్వారా రవాణా నిర్వహించడం వలన తక్కువ ఖర్చుతో ఎక్కువ రవాణా జరుగుతుందని తెలిపారు .ముఖ్యంగా పర్యావరణానికి హానికలకుండా సరుకు రవాణా జరుగుతుందని తెలిపారు.భారతదేశ షిప్పింగ్ పరిశ్రమను పునరుద్ధరించడంలో సహా యపడిన భారతీయ పారిశ్రామికవేత్తలను గౌరవించడానికి 1964లో జాతీయ సముద్రయాన దినోత్సవం స్థాపించ బడింది అని అన్నారు.మారిటైమ్ ఇండియా విజన్ 2030 ఒక్కొక్కటి 300 మిలియన్ టన్నులకు పైగా కార్గో సామర్థ్యం కలిగి ఉన్న మూడు మెగా మేజర్ ఓడరేవులను



నిర్మించాలని, దేశంలో రవాణా చేసే భారతీయ కార్గో స్థాయిని 25 శాతం నుంచి 75 శాతానికి పెంచడం కూడా దీని లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కెప్టెన్ రజిత్ గార్గ్ ,కెప్టెన్ సాహూ, జునీద్ ,గణేష్ శర్మ, రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ కార్యాలయంలో బాబు జగ్జీవ రావు జయంతి వేడుకలు.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో శుక్రవారం బాబు జగజ్జీవన్ రావ్ జన్మదిన వేడుకలను వైసీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు భారత దేశ ఉప ప్రధానిగా ఎన్నో సేవలను ప్రజలకు అందించిన మంచి సంస్కరణ కర్త అని, భారత పార్లమెంట్లో 40 సంవత్సరాలు వివిధ శాఖలలో విధులు నిర్వహించి తన మంచితనాన్ని నిరూపించుకొని ప్రజలకు ఎనలేని సేవలో చేశారని ఆయన చేసిన సేవలను ఇప్పుడు ప్రజలు ఎంతో ఉపయోగించుకుంటున్నారని అంతేకాకుండా ఈరోజు ఆయన జ్ఞాపకం చేసుకోవడం ఎంతో శుభదినం అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రత్యేక హెూదా రావాలంటే...... కాంగ్రెస్ అధికారం లోకి రావాలి....

### వందమంది కాంగ్రెస్ పార్టీ లో చేరిక,

### ఇందిరమ్మ, వై. ఎస్. ఆర్. లను మరువని అవ్వా, తాతలు.

**వింజమూరు( మేజర్ న్యూస్)**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా రావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ఉదయగిరి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సోము అనిల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు . శుక్రవారం వింజమూరు మండల పరిధిలోని బుక్కాపురం పంచాయతీలో దాదాపు 100 మంది ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్ధం పుచ్చుకొని, కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా రాష్ట్రంలో కాంగ్రెస్ లేని లోటు అందరూ చూశారన్నారు. గత ప్రభుత్వాలు ముందు చూపు లేకుండా ప్రజలకు ఉపయోగపడే ఏ మంచి పని చేయలేదన్నారు . ఏ ఒక్క పథకం కూడా ప్రజలకు ఉపయోగపడే విధంగా లేవన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతు రుణమాఫీ , గిట్టుబాటు ధర, తీసుకొస్తామన్నారు. ఎల్కేజీ నుండి పీజీ వరకు అందరికీ ఉచితవిద్య అందిస్తామన్నారు.ఒక్కో ఇంటిలో మూడు రకాల పింఛన్లు తో పాటు ఇంటి నిర్మాణాలు తదితర పథకాలను కూడా అందిస్తామని హామీ ఇచ్చారు . రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఒక కాంగ్రెస్ తోనే సాధ్యమని అన్నారు . కేంద్రంలో,రాష్ట్రంలో కాంగ్రెస్పార్టీ అధికారంలోకి వస్తే రాహుల్ గాంధీ ప్రత్యేక హెూదా ఇస్తారని హామీ



కూడా ఇచ్చారని తెలియజేశారు. బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉంటే ప్రభుత్వ యంత్రాంగాన్ని వాడుకొని ప్రతిపక్షాల పైన కేసులు పెట్టి ఇబ్బంది పెడుతుందన్నారని తెలిపారు.ఉదయగిరి ప్రజలు ఒక్కసారి తనకు అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన అన్నారు.నేటికీ ఇందిరమ్మ, రాజశేఖరరెడ్డి ప్రభుత్వాలు చేసిన మంచి పనులు గురించి గ్రామాలలోకి వెళ్లినప్పుడు అవ్వా, తాతలు చెపుతుంటే చాలా సంతోషం గా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు అండగాఉంటుందన్నారు.తాను గెలిచిన వెంటనే విద్య, వైద్యం, త్రాగు నీరు కి మొదటి ప్రాధాన్యత గా తీసుకొంటానన్నారు.ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు జిల్లా కాంగ్రెస్ కార్యనిర్వహ కార్యదర్శి మద్దూరు రాజగోపాల్ రెడ్డి, జగదీష్ మాల కొండయ్య బాబులు ప్రభాకర్ కార్యకర్తలు గ్రామస్తులు ఉన్నారు.

## మహ్మదీయపూజారులకు “తారక్”గౌరవపారితోషికాలు



**ఆత్మకూరు,మేజర్న్యూస్:** ఆత్మకూరు పట్టణం, రూరల్ మండలంలో 12మశీదుల్లో నాజులు చేయించే పూజారులకు శుక్రవారం యువపారిశ్రామికవేత్త, బిఎస్ఆర్ చారిటబుల్ట్రస్ట్ చైర్మెన్ బొమ్మిరెడ్డి తారక్నాథ్రెడ్డి నగదు పారితోషికాలను పంపిణీ చేశారు. ప్రతిఏటాలాగే ఈదపా కూడా పవిత్ర రంజాన్ మాసంలో మశీదుల్లో నమాజులుచేయించే ఇమామ్లు, యాదాఫీజులు, మౌజేన్లకు తారక్నాథ్రెడ్డి తనస్వంత నిధులను గౌరవపారితోషికంగా అందజేశారు. మొత్తం 40మందికి ఈ పారితోషికాలను అందజేసిన తారక్నాథ్రెడ్డి అందరికి ముందస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లింలందరికీ కూడా ఆయన రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు వారంతా కృతజ్ఞతలు తెలిపి ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో జామియామశీదు ముతవల్లీ షేక్ అహ్మద్, కార్యదర్శి ఎం.డి.సాధిక్హుస్సేన్, ఎం.డి.ముజ్జు, ఎస్డి మున్నా తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా పూజారులంతా తారక్నాథ్రెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## జగనన్న ప్రభుత్వంలో అన్ని వర్గాలకు సమన్యాయం..

### ఉదయగిరి వైసీపీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి



**జలదంకి,మేజర్ న్యూస్ :-**జగనన్న ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేస్తు రాష్ట్రము లో అభివృద్ధి సంక్షేమ రెండు కళ్లుగా భావించి పరిపాలన కొనసాగించారని, అలాగే మరో మారు జగనన్న ప్రభుత్వాన్ని ప్రజలందరూ ఆశీర్వదించాలని ఉదయగిరి వైసీపీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని గట్టుపల్లి, కర్కోల్ పాలెం గ్రామాల్లో మేకపాటి విజయ సంకల్పయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మేకపాటి మాట్లాడుతూ మార్చి 13న జరగనున్న సాధారణ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికార వైఎస్సార్సీపీ అన్ని వర్గాల ప్రజల ఆదరాభిమానాలతో వైసీపీ అభ్యర్థులు విజయకేతానం సాధించడం ఖాయమని మేకపాటి జోస్యం చెప్పారు. ఎన్నికల ప్రచారం చేపడుతున్న సమయంలో అన్నివర్గాల ప్రజల నుంచి వస్తున్న స్పందన మహా ఆనందంగా ఉందని ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి ఆనందం వ్యక్తం చేశారు. స్థానిక వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు, మహిళలు, ప్రజలు, వైఎస్సార్సీపి అభిమానంతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైసీపీ కన్వీనర్ పాలవల్లి మాలకొండారెడ్డి, పులిమి బాబుల్ రెడ్డి, సర్పంచ్ కాకాణి ప్రశాంతి, ఎంపీటీసీ వట్టికాల వరకుమారి, కాకాణి మహాదేవ, వట్టికాల మాల్యాద్రి, గుమ్మాలంపాటి సుబ్బారావు, యాదవ్, దేవరపల్లి రఘురామిరెడ్డి కర్కోలు పాలెం వైసీపీ నాయకులు పెసల వెంకటేశ్వర్లు రెడ్డి, రామిరెడ్డి, గోగుల మధన్ యాదవ్, కొండస్వాములు,శ్రీనివాస్ యాదవ్, కసుకుర్తి మల్లికార్జున, శ్రీహరి, బోడిమల్ల కృష్ణారెడ్డి, గుమ్మడి రమేష్, బుట్టి రాఘవు లు, డబ్బు మాల్యాద్రి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైఎస్ జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే వైయస్సార్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపిస్తాయి

### కాకాణీ పూజిత



**పొదలకూరు సూర్య మేజర్ న్యూస్**పట్టణంలోని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి కుమార్తె కాకాని పూజిత విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శుక్రవారం పట్టణంలోని తోకంచి (వెంకటేశ్వర నగర్) లో ఆమె ఇంటింటికి వెళ్లి వైయస్సార్ పార్టీ అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను స్థానికులకు వివరించారు. ఏ గడపకు వెళ్లిన మహిళలు తన తండ్రిని గుండెల్లో పెట్టుకొని మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. సర్వేపల్లి ప్రజలు అభిమానిస్తున్న తీరు చూస్తుంటే చాలా గర్వంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి తెనాలి నిర్మలమ్మ, వైస్ ఎంపీపీ సోమ అరుణ, ఎంపీటీసీ లక్ష్మీ కళ్యాణి, సర్పంచ్ మల్లికా చిట్టెమ్మ, ఉప సర్పంచ్ వాకాటి శ్రీనివాసులు రెడ్డి, మండల నాయకులు జయ మూర్తి రెడ్డి, మూ లి సతీష్ కుమార్ రెడ్డి, మొలబంటి శేఖర్ బాబు, గంగవరపు వేణుగోపాల్ రెడ్డి, వాకాటి శివారెడ్డి ,తుమ్మల ప్రసాద్, తుమ్మల శ్రీనివాసులు, భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.ద

## . "కొమ్మి"తో "ఆనం" బేటీ



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు మాజీ శాసనసభ్యులు కొమ్మి లక్ష్మయ్యనాయుడును శుక్రవారం మాజీ మంత్రి, ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి బేటీ అయ్యారు. రామనారాయణరెడ్డిని ఈసందర్భంగా లక్ష్మయ్యనాయుడు శాలువా,పుష్పగుచ్ఛంలతో సన్మానించగా లక్ష్మయ్యనాయుడును కూడా రామనారాయణరెడ్డి సన్మానించారు. ఇరువురు దాదాపు గంటపాటి నేటి రాజకీయ పరిణామాలు, ఎన్నికల వాతావరణం, ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు తదితర అంవాల గురించి ఇరువురు నాయకులు చర్చించుకున్నారు. లక్ష్మయ్యనాయుడు తెలుగుదేశం నాయకుడే కాగా కొంతకాలంగా ఆయన ఆనంకు సహకరిస్తారా అన్న ప్రచారం సాగుతుండగా ఈబేటీ ప్రాధాన్యత సంతరించుకొంది. తాను శక్తివంచన లేకుండా సహకరిస్తానని, పట్టుదలగా విజయం కోసం కృషిచేస్తానని కొమ్మి లక్ష్మయ్యనాయుడు ఆనం రామనారాయణరెడ్డికి తెలిపారని చెబుతున్నారు.

## సంఘసంస్కర్త, నిమ్నవర్గాల అభ్యున్నతికి కృషిచేసిన జగజ్జీవన్‌రామ్



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ప్రముఖ సంఘ సంస్కర్త, ఎస్సీ,ఎస్టీ,బిసి బడుగుబలహీనవర్గాల అభ్యున్నతికి ప్రత్యేకంగా కృషిచేసిన నేత బాబూ జగజ్జీవన్‌రామ్ అని ఆత్మకూరు మోటర్‌వెహికల్ ఇన్స్‌పెక్టర్ ఎం.రాములు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎంవిఐ కార్యాలయంలో బాబూజగజ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జగజ్జీవన్‌రామ్ చిత్రపటానికి రాములు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబూజగజ్జీవన్‌రామ్ స్వాతంత్ర్యసమరయోధుడని, భారత తొలిదళిత ఉపప్రధానమంత్రి అని పేర్కొన్నారు. ఆయన బడుగుబలహీనవర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం పాటుపడ్డారని, అలాంటి మహనీయుని స్మరించుకోవడం సంతోషకరంగా ఉందన్నారు. ఆయన వివిద కేంద్రమంత్రి పదవులతో పాటు ఉపప్రధానిపదవిని కూడా చేపట్టారన్నారు. తద్వారా దేశ ప్రజలకు విశేషసేవలందించారని కొనియాడారు. బాబూజగజ్జీవన్‌రామ్ చూపిన బాటలో నేటి యువతరం నడవాలని రాములు కోరారు. ఈకార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రంలో వైసిపి అరాచక,దుష్టపాలన

### -పవన్‌కళ్యాణ్ త్యాగనిరతుడు
### -వాలెంటరీవ్యవస్థకు వ్యతిరేకంకాదు
### -జనసేన ఆత్మీయసమావేశంలో "ఆనం"



ఆత్మకూరు,మేజర్‌న్యూస్: రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి దుర్మార్గపు, దౌర్జన్యకర, దుష్ట, అరాచక, మాఫియాల, అవినీతకర పాలన సాగిస్తున్నారని, తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమిద్వారా ఈపాలనను అంతమొందించి పారదోలాలని, సుస్థిర, స్వచ్ఛ, అభివృద్ధి, సంక్షేమ పాలనకోసం కూటమి అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని, అందుకు తరుణం ఆసన్నమైందని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ఆర్థికశాఖామంత్రి, ఆత్మకూరు నియోజకవర్గ కూటమి ఆధ్వర్యంలోని తెలుగుదేశం అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆత్మకూరులోని తెలుగుదేశం ఎన్నికల కార్యాలయంలో జనసేన పార్టీ నేతలు, కార్యకర్తలు, తెలుగుదేశం శ్రేణుల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. జనసేన ఆత్మకూరు నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ నలిశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా రామనారాయణరెడ్డికి శ్రీధర్ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలుకగా జనసేన శ్రేణులు ఆనంను శాలువాలు, పుష్పగుచ్చాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈసమావేశంలో ఆనం రామనారాయణరెడ్డి ప్రసంగిస్తూ రాష్ట్రంలో అప్రజాస్వామిక, రాజ్యాంగ వ్యతిరేక పాలన సాగనంపేందుకు, ఈపాలనకు చరమగీతం పాడేందుకు అత్యంత సమర్థవంతమైన, అపారఅనుభవం కలిగిన నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని తెలుగుదేశం, దేశంలో అత్యంత సమర్థవంతంగా పాలనసాగిస్తూ, అభివృద్ధి, సంక్షేమానికి ఇతోధికంగా కృషి చేస్తున్న నరేంద్రమోడీ నాయకత్వంలోని బిజెపి, పదవులు ప్రధానంకాదు, ప్రజల ప్రయోజనం ముఖ్యం, రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలు అన్యాయమైపోతున్నారని, అందరికి రక్షణ, ప్రయోజనం ఉండాలన్న లక్ష్యంగా త్యాగనిరతితో, సేవాభావంతో అహర్నిశలు తపన పడుతున్న పవన్‌కళ్యాణ్ నాయకత్వంలోని జనసేన పార్టీలు పొత్తు కుదుర్చుకొని మేలుకలయికగా ఈ ఎన్నికల్లో ఉమ్మడి కూటమి అభ్యర్థులు పోటీ చేస్తున్నారని రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఇంతటి దుర్మార్గపు వైసిపి పాలన ఇంకా కావాలా అని ప్రజలు ఆలోచించుకోవాలన్నారు. చంద్రబాబునాయుడును అన్యాయంగా అరెస్ట్‌చేసిన సమయంలో నిజాయితీపరుడైన,. నిస్వార్థపరుడైన పవన్‌కళ్యాణ్ మానవతా ధృక్పధంతో అండగా నిలిచారని, ప్రజలు పవన్‌కళ్యాణ్‌ను కొనియాడారని ఆనం పేర్కొన్నారు. రాష్ట్రంలో వాలెంటీర్లను ఎన్నికలకు దూరంగా ఉంచాలని, దాంతోపాటు వారిద్వారా పెన్షన్లు పంపిణీ చేయించరాదని ఆదేశిస్తే వైసిపి వారు ఆనెపం తమపై వేసే ప్రయత్నం చేస్తుండడం, అవ్వాతాతలపై ప్రేమ ఒలకబోయడం హాస్యాస్పదంగా ఉందని ఆయన విమర్శించారు. వాలెంటరీవ్యవస్థకు తాము వ్యతిరేకం కాదని, కొందరు చేసిన తప్పిదాలపైనే ఫిర్యాదులు చేశామని, తాము అధికారంలోకి వచ్చాక వాలెంటీర్లకు సాంకేతికపరిజ్ఞానం అలవరిచి ప్రభుత్వంలో భాగస్వామ్యులను చేసుకుంటామని తమ అధినేత నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారని రామనారాయణరెడ్డి వెల్లడించారు. ప్రజలు బాగా ఆలోచించాలని, విధ్వంసకర ప్రభుత్వాన్ని సాగనంపాలని, ఐక్యకూటమి ఆధ్వర్యంలో తెలుగుదేశం ఎంపి అభ్యర్థిగా పోటీచేస్తున్న నిస్వార్థ, అత్యంత సేవానిరతి కలిగిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి, ఎమ్మెల్యేగా తనకు అందరూ సైకిల్‌గుర్తుపై ఓట్లేసి విజయం చేకూర్చేలా కృషి చేయాలని రామనారాయణరెడ్డి కోరారు. తాము విజయం సాధించాక ఆత్మకూరు సర్వతోముఖాభివృద్ధికి పెండింగ్‌లో ఉన్న ప్రధాన సమస్యల పరిష్కారానికి తప్పకుండా పట్టుదలగా కృషిచేస్తామని ఆనం స్పష్టం చేశారు.

**ఆత్మకూరులో పదేళ్ళలో అభివృద్ధి శూన్యం- ఆనం హయాంలో అమోఘం**

ఆత్మకూరు నియోజకవర్గంలో గత పదేళ్ళలో పాలనలో అభివృద్ధి శూన్యమని, ఇక్కడ రెండుదపాలుగా గెలిచిన ఒక ఎమ్మెల్యే మంత్రి అయినా, ఆయన మృతితో సోదరుడు మళ్ళీ ఎమ్మెల్యే అయినా అభివృద్ధి లేనేలేదని, ప్రధాన సమస్యలు పేరుకుపోయి ఉన్నాయని ఆత్మకూరు నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ నలిశెట్టి శ్రీధర్ తీవ్రంగా విమర్శించారు. గతంలో ఐదేళ్ళు ఆనం రామనారాయణరెడ్డి ఇక్కడ ఎమ్మెల్యేగా, మంత్రిగా ప్రాతినిధ్యం వహించిన సమయంలో ప్రగతిని పరుగులుతీయించారని, అనేక వైద్య,విద్యా,సాంకేతిక,గురుకుల విద్యాసంస్థలు, అనేక భవనాలు, రోడ్లు, జాతీయరహదారులు సాధించి రికార్డుస్థాయిలో చేశారని, అభివృద్ధి ప్రధాతగా అందరి మదిలో నిలిచిపోయారని శ్రీధర్ పేర్కొన్నారు. తమ పార్టీ ఆధ్వర్యంలో ఆత్మకూరు నియోజకవర్గంలో ప్రధాన సోమశిల జలాశయంసమస్య, రైతులసమస్యలు, ఇసుకదోపిడీ, మట్టిమాఫియా, ఏఎస్‌పేట,సోమశిల పర్యాటకకేంద్రాలుగా ఏర్పాటు, ఈప్రాంత,మెట్టప్రజల ఆకాంక్ష అయిన నడికుడి-శ్రీకాళహస్తి రైలుమార్గం తదితర అంశాలపై అనేక ధర్నాలు, రాస్తారోకోలు, నెల్లూరుకు పాదయాత్ర, రిలేదీక్షలు, ఆమరణదీక్ష తదితర ఉద్యమాలు చేసినా ఏమాత్రం ఫలించలేదని, ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని, అందరం చిత్తశుద్ధిగా, పట్టుదలగా పనిచేసి ఆనం రామనారాయణరెడ్డిని ఎమ్మెల్యేగా, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ఎంపిగా గెలిపించుకోవాలని, అప్పుడే ఈ సమస్యలకు ఖచ్చితంగా పరిష్కారం లభిస్తుందని శ్రీధర్ పేర్కొన్నారు. ఈసమావేశంలో నియోజకవర్గ టిడిపి పరిశీలకులు బుల్లెట్ రమణ, నెల్లూరు మాజీ కార్పోరేట్ ఆనం రంగమయూర్‌రెడ్డి, తెలుగుదేశం పట్టణ అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, మండల పార్టీ అధ్యక్ష,ప్రధానకార్యదర్శులు సుంకర పెంచలచౌదరి, జిల్లా తెలుగుయువత నాయకుడు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, కౌన్సిలర్లు సూరా భాస్కరరెడ్డి, మాదాల శ్రీనివాసులునాయుడు,పట్టణ టిడిపి ప్రధానకార్యదర్శి పల్లవోలు జయాకర్, తెలుగుదేశం నాయకులు చల్లా రవికుమార్‌రెడ్డి, నాగభూషణమ్మ, గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, తోడేటి వెంకటయ్య, గోరీషబ్బీర్, చెరుకూరు శ్రీనివాసులునాయుడు, మాలెపాటి సురేష్, ఖాజామస్తాన్, జనసేన నాయకులు దాడి బాలుకిరణ్, బండి అనిల్‌కుమార్, నాగరాజుయాదవ్, పందిపాటి ప్రవీణ్, కె.శ్రీనివాసభరత్, ఉదయగిరి రవి, జమ్మల ప్రసాద్, జమ్మల శిరీషా,గడ్డం సురేంద్ర, పలువురు టిడిపి,జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్యసమరయోధుడు,సంఘసంస్కర్త జగజ్జీవన్‌రామ్



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:**బాబూజగజ్జీవన్‌రామ్ భారత స్వాతంత్ర్యసమర యోధుడు, సంఘసంస్కర్త, దళిత,బడుగు,బలహీనవర్గాల అభివృద్ధికి, ఎనలేని కృషిచేసి సేవలందించిన మహానేత అని ఏపి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఏసిపోగు బాబుమాదిగ, ఆత్మకూరు ప్రభుత్వ జిల్లా వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ అవినాష్‌లు పేర్కొన్నారు. శుక్రవారం జగజ్జీవన్‌రామ్ 116వ జయంతి సందర్భంగా ఆత్మకూరులోని శ్రీధర్‌గార్డెన్స్‌కళ్యాణమండపంలో వేడుకలు నిర్వహించగా డాక్టర్ అవినాష్ అతిధిగా హాజరయ్యారు. జగజ్జీవన్‌రామ్ చిత్రపటానికి బాబు,డాక్టర్ అవినాష్‌లు పూలమాల వేసి నివాళులర్పించారు. బాబూజి జయంతికేక్‌ను కట్‌చేసి అందరికీ పంచిపెట్టారు. ఈసందర్భంగా బాబూజీ దేశ ప్రజలకందించిన సేవలు, ఆయన చేసిన సంస్కరణలు, ఆయన జీవిత విశేషాలను గురించి వారు వివరించారు. స్వాతంత్ర్యసమరయోధుడుగా, సంఘసంస్కర్తగా, బడుగు,బలహీనవర్గాల అభ్యున్నతికి విశేషకృషి సలిపిన నేతగా అందరి ఆదరాభిమానాలు పొందిన మహానేత అని పేర్కొన్నారు. నిరుపేద దళితకులంలో జన్మించిన బాబూజీ ఉన్నత చదువులతో రాణించి పలు ఉద్యమాలు నిర్వహించి భారత ఉపప్రధాన మంత్రి పదవితోపాటు అనేక పదవులు పొంది సమర్థవంతంగా నిర్వహించి దేశప్రజలకు సేవలందించారని బాబు, రాజశేఖర్‌లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో డాక్టర్ అవినాష్‌ను, బాబుమాదిగలను కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అద్దంకి రామకృష్ణ, బొటిక శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదాత గాలి రమణమ్మ కు నివాళులు.



**కావలి మేజర్ న్యూస్:**కావలి పట్టణం ఉదయగిరి రోడ్డు లోని కరెంట్ పవర్ సబ్ స్టేషన్ సమీపంలో ఆంజనేయస్వామి విగ్రహం వీధిలో నివాసముంటున్న గాలి రమణమ్మ అనే 90 సంవత్సరాల మహిళ మరణించగా ఆమె కుమారులు శ్రీనివాసులు మరియు ప్రసాదరావులు ఆమె నేత్రాలను దానం చేశారు . ఈ సందర్భంగా ఆమె పెద్ద కుమారులు , ప్రజా సైన్స్ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , జీవికె మెమోరియల్ ట్రస్ట్ కోశాధికారి గాలి శ్రీనివాసులు మాట్లాడుతూ తమ తల్లి కోరిక ప్రకారం ఆమె మరణానంతరం ఆమె నేత్రాలను దానం చేశామని అన్నారు . కండ్లను కాటికి పంపకుండా మరో ఇద్దరు అంధులకు చూపు కల్పించవచ్చని అన్నారు . రెడ్ క్రాస్ ఛైర్మన్ రవిప్రకాష్ మాట్లాడుతూ ఇది కావలి రెడ్ క్రాస్ ద్వారా జరిగిన 132వ నేత్రదానమని అన్నారు . మోడ్రన్ కంటి ఆసుపత్రి సిబ్బంది ఆమె కార్నియాలను సేకరించారు . రమణమ్మకు పలువురు రెడ్ క్రాస్ మరియు జన విజ్ఞాన వేదిక సభ్యులు నివాళులు అర్పించారు .

## ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే ప్రసన్న



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:**–నగర పంచాయతీలోని ఖాజా నగర్ మసీదులో శుక్రవారం జరిగిన రంజాన్ మాస ప్రత్యేక ప్రార్ధనలు కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొని ప్రార్ధనలు చేశారు. అనంతరం ముస్లిం సోదరులు ఉపవాస దీక్ష విరమిస్తూ ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఇఫ్తార్ విందులో పాల్గొని విందు స్వీకరించారు. ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి భారీ మెజారిటీతో గెలవాలని, కోవూరు నియోజకవర్గంలో భారీ మెజార్టీతో గెలిచి తిరిగి అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పనులు నిర్వహించేలా ప్రార్ధనలు నిర్వహించారు. ఇఫ్తార్ విందులో మోర్ల మురళి, చైర్పర్సన్ సుప్రజా మురళి, షకీలా బేగం, కౌన్సిలర్ చీర్ల ప్రసాద్ యాదవ్, అనంతమ్మ, శ్రీదేవి, ప్రవళిక ,ఇలియాజ్, పెద్ద అల్లాబక్షు, షాహుల్ ,చెర్లో సతీష్ రెడ్డి, డాక్టర్ అల్లా బక్షు,దస్తగిరి, టంగుటూరు మల్లికార్జున్ రెడ్డి, యానాదిరెడ్డి మోర్ల భరత్, విల్సన్ శ్రీకాంత్ రెడ్డి, యానాదిరెడ్డి, మోహన్, చలంచర్ల పెంచలయ్య, మోర్ల భరత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగజ్జివన్ రామ్ జయంతి వేడుకలు



**అనుమ సముద్రంపేట మేజర్ న్యూస్** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శుక్రవారం ప్రముఖ స్వాతంత్ర సమర యోధుడు, సంఘ సంస్కర్త, భారత ఉప ప్రధాని డా" జగజ్జివన్ రామ్ 117వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్బంగా ఏఎస్ పేట మండలం టౌన్ లో ఎంఎస్పీ మండల ఇన్చార్జి దుడ్డు రవి మాదిగ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్బంగా ఎమ్మార్పీఎస్ ఆత్మకూరు నియోజకవర్గ బిట్ టూ ఇన్చార్జి ,తాటిపర్తి లక్ష్మయ్య మాదిగ పాల్గొని మాట్లాడుతూ ఒక గొప్ప రాజకీయ నాయకుడు,పోరాట యోధుడు, సంఘ సంస్కర్త అయిన డా "బాబు జగజ్జివన్ రామ్ బీహార్ లోని అట్టడుగు సామాజిక వర్గం నుంచి వచ్చి భారత పార్లమెంట్ లో 50 సంవత్సరాల పాటు వివిధ పదవులతో పాటు భారత్ దేశ ఉప ప్రధాని గా కూడా సేవాలాందించాడని కొనియాడారు.. అదేవిధంగా...ఎస్సీ వర్గీకరణే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి గెలుపే లక్ష్యంగా ఈనెల 8 వతేదీన గుంటూరులో జరిగే ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని అందుకు ఆత్మకూరు నియోజకవర్గంలోని ఏఎస్ పేట మండలం నుండి అత్యధిక సంఖ్యలో తరలి రావాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో ఎంఎస్పీ సీనియర్ నాయకులు కప్పల తిరపతయ్య మాదిగ, తలారి మాలకొండయ్య,తలారి చిన్నయ్య,బి.సురేష్,స్టీఫన్ మాదిగ,ఎమ్మార్పీఎస్ నాయకులు తగరపు హరిబాబు, మండలంలోని యువకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## జగజ్జీవన్ రామ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి



**నెల్లూరు, (మేజర్ న్యూస్)** బాబు జగ్జీవన్ రామ్ జీవితాన్నిప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎస్ లవన్న అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో బాబు జగ్జీవన్ రామ్ జయంతిని సందర్భంగా ఆయన చిత్రపటానికి జిల్లా రెవెన్యూ అధికారి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం తన జీవితాన్ని త్యాగం చేశారన్నారు. అనేక పదవులను సమర్థవంతంగా నిర్వహించి దేశానికి గొప్ప పరిపాలన అందించారని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ ఆ మహనీయుని ఆశయ సాధన కోసం దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఎ. ఓ శర్మ, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు

# మహెూన్నత వ్యక్తి బాబు జగజ్జీవన్ రామ్

### - ఘనంగా నివాళులర్పించిన ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్



**నెల్లూరు క్రైమ్ (మేజర్ న్యూస్)**మానవతావాదం, ఆదర్శవాదం వంటి పలు సద్గుణాలు కలిగిన మహెూన్నత వ్యక్తి బాబూ జగజ్జీవన్ రామ్ అని జిల్లా యస్.పి. కె ఆరీఫ్ హాఫీజ్ కొనియాడారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ అంటరానితనం పై ఉక్కుపాదం మోపి, దేశ ప్రజలను సంఘటితం చేసిన గొప్ప దార్శనికులు. ఎంతో మందికి మార్గదర్శకుడైన అజాత శత్రువు అని, మొదటి మహిళా లోక్ సభ స్పీకర్ మీరా కుమార్ తండ్రి అయిన ప్రజానాయకుడు బాబు జగ్జీవన్ రామ్ అని తెలిపారు.ప్రజలకు ఆశాజ్యోతి. రాజనీతిజ్ఞుడు, పరిపాలనాదక్షుడు, ప్రజలు ఆప్యాయంగా "బాబూజీ" అని పిలిచేవారని వెల్లడించారు. నేడు ఆయన జయంతి సందర్భంగా ఆ మహావీరుడికి నమస్సుమాంజలు అర్పించుకుందామన్నారు. డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమరయోధుదిగా, సంఘసంస్కర్తగా, పట్టుదల, వారు చేసిన త్యాగాలకు గుర్తుగా జిల్లా వ్యాప్తంగా అన్నీ పోలీస్ స్టేషన్ లల్లో జయంతి వేడుకలను నిర్వహించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ, డిపిఓ అధికారులు ,ఇబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాగళం షో అట్టర్ ప్లాఫ్

**చేజర్ల దింపుడు కల్లం లో తెదేపా ఎన్నికల ప్రచారం సభ.**

**వైసీపీలో ఉంటూ టిడిపి కోవర్టులుగా**

**ఉన్న వారు ప్యాకేజీలు తీసుకుని టిడిపి తీర్థం.**

**చోటా నేతలు (కోవర్టులు) వాపుని బలుపు అనుకుంటున్నా తెదేపా అభ్యర్థులు.**

**సభకు ముఖం చాటేసిన అసలైన తెలుగు తమ్ముళ్లు.**



**చేజర్ల, మేజర్ న్యూస్**అమావాస్య తిధి రోజు ఇతర పార్టీలతో పొత్తు పెట్టుకుని కూటమిగా ఏర్పడి దింపుడు కళ్ళం ఆశతో కొట్టుమిట్టాడుతున్న తెలుగుదేశం పార్టీ చేజర్లలో ఎన్నికల ప్రచార సభ శుక్రవారం దింపుడు కళ్ళంలో (దింపుడు కల్లం అనేది మానవుని మరణ సమయంలో నిర్వహించే ఒక హిందూ సాంప్రదాయం. ఈ సాంప్రదాయం ప్రకారం శవయాత్ర జరుగుతున్నపుడు చనిపోయిన వారి మీద మమకారముతో కొంతమంది శవాన్ని ఒక ప్రదేశంలో పాడెమీద నుంచి కిందకు దింపి శవం చెవిలో మూడుసార్లు వాళ్ళ పేరు పెట్టి పిలుస్తారు. తరువాత మళ్ళీ శ్మశానం వైపు తీసుకెళతారు) నిర్వహించింది. 2019 తర్వాత తెలుగు తమ్ముళ్లు పార్టీకి ముఖం చాటేసిన వారు కొందరైతే కొందరు అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరి ప్రజలకు సేవ చేస్తున్నారు. గడిచిన 58 నెలలుగా రాష్ట్రంలో సంక్షేమ పాలన అందించిన జగనన్న ప్రభుత్వానికి జనాలు రెండవసారి జై కొట్టేందుకు సిద్ధంగా ఉండగా ఈసారి ఎలాగైనా కొన ఊపిరితో ఉన్న పార్టీని అధికారంలోకి తీసుకొని రావాలని టిడిపి దింపుడు కళ్ళం ఆశతో ప్రయత్నం చేస్తుంది. ఈ ఆశతో మండల కేంద్రమైన చేజర్లలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రచార సభ నిర్వహించింది. ఈ సభను చేజర్ల గ్రామంలో ప్రజలు ఏర్పాటు చేసుకున్న దింపుడు కల్లంలో నిర్వహించింది. మండల తెలుగుదేశం పార్టీ నాయకత్వం సరిగా లేకపోవడంతో పాటు ఎలాగైనా తెదేపాను మండలంలో సరైన గాడిలో పెట్టాలని ఇప్పటికే వైఎస్సార్సీపీలో కొనసాగుతూ టిడిపి కోవర్టులుగా వ్యవహరిస్తున్న వారందరినీ సమీకరించి వారందరికీ తాయిలాలు సమర్పించి వారిని హడావిడిగా నిన్నటి రోజున పార్టీలో చేర్చుకున్నారు. బహుశా పార్టీలో చేరిన వారి అనారోగ్య పరిస్థితులు దృష్ట్యా ఏర్పడిన వాపును బలుపని అపోహ పడి వారికి ప్యాకేజీలిచ్చి పప్పులో కాలు వేసినట్లయి అయింది. ప్యాకేజీ వీరులు మరల జంపు జిలానిలుగా మారి టిడిపిలో చేరడంతో పార్టీ కోసం ప్రాణం ఇచ్చే అసలైన తమ్ముళ్లు చేజర్లలో శుక్రవారం జరిగిన సభకు ముఖం చాటేసారు. వలస వచ్చిన నాయకులు ప్యాకేజీలు తీసుకుని గంటకో, పూటకో పార్టీలు మారుస్తూ ఉండడం, ప్యాకేజీ స్టార్ లందరూ వచ్చి తెలుగుదేశం పార్టీ ఆక్రమించుకుని కర్ర పెత్తనం చేయడం గతంలో మేము గమనించామని మేమేమి వెదవలు వెర్రి వెంగళప్పలం కాదని తెలుగు తమ్ముళ్లు బాహాటంగానే విమర్శిస్తున్నారు. ఎలాగైనా పార్టీని అధికారంలోకి తీసుకుని రావాలనుకున్న ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు చేజర్ల మండలంలో స్థానిక నాయకులు ఎన్నికల ప్రచార సభ నిర్వహించాలని మూడు రోజుల క్రితం పర్యటన జరిపారు. ఈరోజు ప్రచార సభ ఏర్పాటు చేసిన స్థలం దింపుడు కళ్ళమని ఇక్కడ ఏ కార్యం చేసిన కలిసి రాదని తెలిసినా స్థానిక నాయకులు పార్టీ పెద్దలకు తెలుపలేదు. తెలుగు తమ్ముళ్లు గుర్రుమని గళం ప్రజాగణం సభకు ముఖం చాటేయడంతో పాటు స్థానిక నాయకులు సభ ఏర్పాటు చేసిన స్థలం! దింపుడు కల్లమని తెలపకపోవడంతోపాటు కార్యకర్తలు భయాందోళన చెంది దింపుడు కళ్ళం ఆశ కూడా వదులుతున్నట్లు అయింది. జంపు జిలానిలు, కోవర్టులు ప్యాకేజీ వీరుల చేష్టలతో గతంలో విసిగి వేసారి స్తబ్దుగా దింపుడు కళ్ళం ఆశతో ఉన్న తమ్ముళ్లు ప్రజాగళం సభను పట్టించుకోకపోవడంతో చేజర్ల ప్రచారం అట్టర్ ప్లాప్ అయినట్టు విశ్లేషకులు బాహాటంగానే చర్చించుకుంటున్నారు.ఇక అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాత్రం తనదైన శైలిలో ఎవరు పార్టీని వీడిన తమకేమీ లోటు లేదన్నట్టుగా వారి పని వారు చేసుకుంటూ ప్రచారంలో ముందుకు వెళుతున్నారు. 58 నెలలుగా సంక్షేమ సుపరిపాలన అందించిన జగన్ మోహన్ రెడ్డిని రెండవసారి ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు సంక్షేమ పాలనలో లబ్ధి పొందిన ప్రతి ఒక్క లబ్ధిదారుడు నాయకులు ఎంత మంది పార్టీలు మారిన మేమంతా జగన్ వెంటనే నడుస్తామని రెండవసారి పేదల ప్రభుత్వాన్ని తీసుకుని వచ్చేందుకు సంసిద్ధులై ఉన్నారు.

## కొత్త దళితవాడలో మాజీ మంత్రి సోమిరెడ్డి ప్రచారం.



**ముత్తుకూరు ఏప్రిల్ 5( మేజర్ న్యూస్)** మండల కేంద్రంలోని కొత్త దళితవాడలో శుక్రవారం సాయంత్రం మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఎన్నికల ప్రచారం చేశారు. పట్టణ అధ్యక్షులు బోలి గర్ల శ్రీనివాస్ యాదవ్ నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయనకు గ్రామస్తులు స్వాగతం పలికారు. అంతకుముందు యాదవ వీధిలో కొంతమంది టిడిపిలో చేరారు. అదే విధంగా పెద్ద మసీదులో ముస్లిం సోదరులు ఆయనకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. అనంతరం మాజీ మంత్రి సోమిరెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి, కార్యదర్శి సురేంద్ర, తెలుగు యువత అధ్యక్షులు మునిరెడ్డి, తిరుపతి పార్లమెంటు ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పెడకాల కాంతారావు, నేనిస్తాన్ తెలుగు యువత కమిటీ కార్యదర్శి దండు శ్రీనివాసులు, మైనార్టీ నాయకులు అలిముత్తు , అబ్దుల్ షఫీ ఉల్లా, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బాబూ జగ్జీవన్‌రాం సేవలు స్ఫూర్తిదాయం



### - జిల్లా కలెక్టర్ హరి నారాయణన్

**నెల్లూరు, కలెక్టరేట్ (మేజర్ న్యూస్)**దేశ స్వాతంత్ర్య ఫలాలు అన్ని వర్గాల ప్రజలకు అందాలన్న లక్ష్యంతో, సమసమాజ స్థాపన కోసం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త బాబు జగ్జీవన్ రామ్ అని, వారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు సమ సమాజ స్థాపనలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ఎం హరినారాయణన్ పిలుపునిచ్చారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం ఉదయం నగరంలోని వేదాయపాలెం కూడలిలో గల బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి కలెక్టర్ పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో ప్రతిఒక్కరికి ప్రభుత్వ ఫలాలు అందాలని, అన్నివర్గాలు ఆనందంగా జీవించాలని వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం కృషిచేసిన గొప్ప మహనీయులు డా. బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ వెల్ఫేర్ డిడి రమేష్, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మేమంతా సిద్ధంబస్సు యాత్ర విజవంతం చేయండి.



**ఉదయగిరి మేజర్ న్యూస్.** మేమంత సిద్ధం బస్సు యాత్ర విజయవంతం చేయాలనీ మండల కన్వీనర్ గానుగ పెంట ఓబులరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకర్లు సమావేశంలో మాట్లాడుతూ కావలి నియోజకవర్గంలోని ఏప్రిల్ 6న శనివారం రోజున మేమంతా సిద్ధం సభ నిర్వహించబడుతుంది. కావున ఉదయగి నియోజకవర్గం ఉదయగిరి మండలం,నుండి పార్టీ శ్రేణులు , కార్యకర్తలు , అభిమానులు మరియు ప్రజలు విచ్చేసి సభను జయప్రదం చేయవలసిందిగాకోరారు.

## నారాయణరెడ్డిపేట ఇఫ్తార్ విందులో పాల్గొన్న వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల



**నెల్లూరు రూరల్ (మేజర్ న్యూస్)** నెల్లూరు రూరల్ నియోజకవర్గం లోని ఒకటవ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ నారాయణరెడ్డిపేటలో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో నెల్లూరు రూరల్ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. 1వ డివిజన్ కార్పొరేటర్ జానా నాగరాజ్ గౌడ్, ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ మౌల తదితరుల ఆధ్వర్యంలో రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని పవిత్ర ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లిం సోదరుల నిమిత్తం శుక్రవారం సాయంత్రం ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం జరిగింది. నారాయణరెడ్డి పేటలో కవిత రంజాన్ మాసం సందర్భంగా ఏర్పాటుచేసిన ఇఫ్తార్ ఇందులో పాల్గొనేందుకు విచ్చేసిన వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డికి స్థానిక ముస్లిం మైనారిటీ సోదరులు ముస్లిం సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి అధ్యక్షులు ఆనం విజయకుమార్ రెడ్డి, వైస్సార్సీపీ సీనియర్ నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి, రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మాలెం సుధీర్ కుమార్ రెడ్డి, లేబూరు పరమేశ్వర రెడ్డి, వాల్మేటి లక్ష్మీ నర్సారెడ్డి,ఏఎంసీ వైస్ చైర్మన్ ఒట్టూరు సుధాకర్ యాదవ్, వాల్మేటి సుధాకర్ రెడ్డి, నాపా సుబ్బారావు, సయ్యద్ హయత్ బాబా, షేక్ ఇమ్రాన్, మైపాడు అల్లాబక్షు, షేక్ జాకీర్, నాయబ్ రసూల్, 2వ డివిజన్ కార్పొరేటర్ పి రామ్మోహన్ యాదవ్, జిల్లా వైసీపీ కార్యదర్శి షేక్ రియాజ్, రైల్వే బోర్డు సభ్యులు స్వర్ణ వెంకయ్య, నియోజకవర్గ పరిశీలకులు మల్లు సుధాకర్ రెడ్డి, పోట్లూరు జయవర్ధన్, నాగ శ్రీనివాసులురెడ్డి, వైవీ రెడ్డి, ఇక్బాల్ బాయ్, శ్రీధర్ బాబు, మధు, బెల్లంకొండ వెంకయ్య, మాదా బాబు, ముస్లిం సోదరులు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజయం మనదే

## ఖలీల్ గెలుపుకు కృషి చేయండి

### - నగర కార్పొరేటర్లు,డివిజన్ ఇంచార్జీలకు విజయసాయిరెడ్డి దిశా నిర్దేశం



**నెల్లూరు, (మేజర్ న్యూస్)** రానున్న ఎన్నికల్లో నెల్లూరు సిటి అసెంబ్లీ నియోజకవర్గంలో వైఎస్సార్సీపీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని నియోజక వర్గ పరిధిలోని కార్పోరేటర్లు,డివిజన్ ఇంచార్జీలకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి విజయసాయిరెడ్డి దిశా నిర్దేశం చేశారు..శుక్రవారం రామూర్తి నగర్ లో తన క్యాంపు కార్యలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి కార్పోరేటర్లు, డివిజన్ ఇంచార్జీలు హాజరయ్యారు. ఈ ఎన్నికల్లో గెలుపు కోసం అనుసరించాల్సిన పద్దతులపై వారితో చర్చించారు..సిటిలో గత ఇరవై రోజులుగా జరుగుతున్న ఎన్నికల ప్రచారంపై సంతృప్తి వ్యక్తం చేశారు ఈ సమావేశానికి నగర మేయర్, స్రవంతి, పార్టీ సిటి ఎమ్మెల్యే అభ్యర్థి ఎండి ఖలీల్, పార్టీ జిల్లా అధ్యక్షుడు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, సిటి పార్టీ అధ్యక్షుడు పెంచల రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# 33వ డివిజన్ నుండి 30 కుటుంబాలు వైసీపీలో చేరిక

### -కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించిన వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల



**నెల్లూరు (మేజర్ న్యూస్)** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 33వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ నుండి 30 కుటుంబాలు రూరల్ వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరారు. ఆ డివిజన్లోని వెంగల్ రావు నగర్ ఏ బ్లాక్ ప్రాంతానికి చెందిన 30 కుటుంబాలు వెంకటేశ్వర్లు, పద్మ ఆధ్వర్యంలో 33వ డివిజన్ ఇంచార్జ్ బెజవాడ మేఘనాథ్ సింగ్ సహకారంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేరారు. పార్టీలో చేరిన వారికి కండువా కప్పి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆధన ప్రభాకర్ రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. భవిష్యత్తులో వారికి పార్టీలో సముచితమైన గౌరవంతో పాటు తగిన ప్రాధాన్యతను ఇవ్వడం జరుగుతుందని, వారందరిని మనస్ఫూర్తిగా అభినందిస్తూ పార్టీలోకి ఆహ్వానిస్తున్నానని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి, రైల్వే బోర్డు సభ్యులు స్వర్ణ వెంకయ్య, రాష్ట్ర సేవ దళ్ అధ్యక్షులు మలెం సుధీర్ కుమార్ రెడ్డి స్థానిక నాయకులు గాలి మోషే, శ్రీను, వెంకటేశ్వర్లు, చందు, రాజన్న వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ దే అధికారం

### ... వైసీపీ పాలనపై ప్రజలు విసిగిపోయారు

### ... మాజీ మంత్రి సోమిరెడ్డి



**నెల్లూరు ( మేజర్ న్యూస్ )** రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ దే విజయమని వైసిపి పాలనపై ప్రజలు విసిగిపోయారని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం అల్లిపురంలో శుక్రవారం టీడీపీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్చార్జి శ్రీధర్ రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ప్రజావ్యతిరేక పాలనను వ్యతిరేకించి 16 నెలల అధికారాన్ని వదులుకొని తిరగబడ్డ ఎమ్మెల్యే ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. తెలుగుదేశం పార్టీ తరపున నెల్లూరు పార్లమెంటు సభ్యులుగా పోటీచేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని, నెల్లూరు రూరల్ శాసనసభ్యులుగా పోటీచేస్తున్న కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారునెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఒక చేత్తో పది రూపాయలు ఇచ్చి, ఇంకో చేత్తో వంద రూపాయలు లాక్కునే ఈ దుర్మార్గపు వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే వాలంటీర్లకు ఇంకా మెరుగైన సౌకర్యాలు కల్పిస్తారన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే నెలకు 4వేల రూపాయల పెన్షన్ ను నేరుగా ఇంటివద్దకే అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మేకల రామమూర్తి తో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు

# జగజ్జీవన్ రామ్ కు నివాళులర్పించిన విజయ్ సాయి రెడ్డి, ఆదాల




**నెల్లూరు (మేజర్ న్యూస్)** భారతదేశ తొలి ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శుక్రవారం ఆయన చిత్రపటానికి నెల్లూరు రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి పూలమాలలువేసి ఘన నివాళులు అర్పించారు. ఈ మేరకు నెల్లూరు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి విజయసాయి రెడ్డితో కలిసి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ కు నివాళులర్పించారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ నేటి యువతకు ఆదర్శప్రాయులని, సమసమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి మహొన్నతమైనది అని, డాక్టర్ బాబు జగజీవన్ రామ్ ఆదర్శంగా తీసుకుని ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని రూరల్ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి, రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మాలెం సుధీర్ కుమార్ రెడ్డి, పార్టీ రూరల్ పరిశీలికలు మల్లు సుధాకర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు బద్దేపూడి రవీంద్ర, పోట్లూరు జయవర్ధన్, షేక్. నవాబ్ జాన్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చంద్రబాబు చేసిన తప్పు క్షమించరానిది

### - ఉసూరుమంటున్న వృద్ధులు, ఆరోగ్యం సరిలేని వారు, దివ్యాంగులు

### టీడీపీకి ఇవే చివరి ఎన్నికలు

### విజయసాయి రెడ్డి సమక్షంలో తేదేపా నుంచి వైఎస్సార్సీపీలో చేరిన రవీంద్ర దంపతులు



**నెల్లూరు (మేజర్ న్యూస్)** వృద్ధులు, ఆరోగ్యం సరిలేని వారు, దివ్యాంగులకు ఇంటి వద్దకు పెన్షన్ రాకుండా చేసి తెలుగుదేశం అధినేత చంద్రబాబు క్షమించరాని తప్పిదం చేశాడని రాజ్యసభ సభ్యులు, నెల్లూరు వైఎస్సార్సీపీ ఎంపీ అభ్యర్థి విజయసాయి రెడ్డి మండిపడ్డారు. నగరంలో రామ్మూర్తి నగర్ లోనిహాఆయన క్యాంపు కార్యాలయంలో నెల్లూరు రూరల్ మండలం నుంచి తెలుగుదేశం పార్టీకి చెందిన సీనియర్ నాయకులు బద్దెపూడి రవీంద్ర, రుక్మిణి దంపతులు నెల్లూరు ఎంపీ, రూరల్ నియెజక వర్గ హాపార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. హారవీంద్ర దంపతులకు పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి, అనంతరం విజయసాయి రెడ్డి మీడియాతో మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో వృద్ధులు, దివ్యాంగులు, ఆనారోగ్యంతో బాధపడుతున్న వారు ప్రతి నెలా పెన్షన్ తీసుకోవడంలో ఎటువంటి ఇబ్బందులు పడేవారు కాదని, వాలంటీర్లు నేరుగా వారి ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ అందించేవారని అన్నారు. అయితే తన స్వార్థ ప్రయోజనాల కోసం పెన్షన్ల పంపిణీకి వాటంటీర్లనుహాదూరం చేయడం క్షమించరానిదని అన్నారు. వాలంటీర్ల కుటుంబాలు, వాలంటీర్ సేవలపై ఆధారపడ్డ ప్రజలు చంద్రబాబును ఎప్పటికీ క్షమించరని అన్నారు. ప్రజల మనసుల్ని అర్థం చేసుకొని మెలిగే రాజకీయ నాయకులకే మనుగడ ఉంటుందని,హాందుకు భిన్నంగా ప్రవర్తించిన చంద్రబాబుకు ప్రజలు ఈ ఎన్నికల్లో సరైన బుద్ధి చెబుతారని అన్నారు.తెదేపా హయాంలో బద్దెపూడి రవీంద్ర రాష్ట్ర ఎస్టీ, ఎస్టీ కమిషన్ మెంబర్ గా పనిచేశారని ఆయన సతీమణి రుక్మిణి రూరల్ మండలం జెడ్పీటీసీ గా పనిచేశారని, జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న ప్రజారంజక పాలనకు ఆకర్షితులై, వారు పార్టీలో చేరడం సంతోషంగా ఉందని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఆ పార్టీలో పనిచేస్తూ, ప్రజాక్షేత్రంలో వారు సంపాదించిన అనుభవం తమకుహానియోజకవర్గంలోహాజిల్లాలో పార్టీ బలోపేతానికి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ సందర్భంగాహామేమంతా సిద్ధంహాభ గురించి మీడియా ప్రతినిధులు ప్రశ్నలకు బదులిస్తూ శనివారం ఉదయం 9 గంటల నుంచి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిహాప్రజలు, నాయకులను కలుస్తారు. బస్సు యాత్రలోహాభోగంగాహామొద్య మధ్యలో ఏర్పాటు చేసిన స్వాగత్ పాయింట్స్ వద్ద ఆయన ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు. అనంతరం సాయంత్రం 4 గంటల సభా ప్రాంగణానికిహాచేరుకొని, 4.:30 గంటలకు సభను ఉద్దేశించి ప్రసంగిస్తారు. 6 గంటలకు సభ ముగుస్తుందని విజయసాయి రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలోమేయర్ పొట్లూరి స్రవంతి జయవర్ధన్ ,మల్రెడ్డి శ్రీనివాసులురెడ్డి మల్రెడ్డి కోటారెడ్డి,మాలెం సుధీర్ కుమార్ రెడ్డి, మల్లు సుధాకర్ రెడ్డి ఉన్నారు

# మైనార్టీల అభ్యున్నతి టీడీపీ, ఎన్డీఏ ప్రభుత్వాలతో సాధ్యం

**- ముస్లీంమైనార్టీలకు టీడీపీ హయాంలోనే అనేక సంక్షేమ పథకాలు ఇచ్చాం**

**- పింఛన్ల విషయంలో రాజకీయ నాటకాలు ఆడుతున్న వైసీపీ**

**- అధికారులు ఇంటికి వెళ్లి పింఛన ఇవ్వవద్దని కోర్టు చెప్పలేదు**

**- వైసీపీ ప్రభుత్వతీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డ నారాయణ, వేమిరెడ్డి**



**నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్)**మైనార్టీల అభ్యున్నతి టిడిపి, ఎన్డీఏ ప్రభుత్వాలతో సాధ్యమని, ముస్లిం మైనార్టీలకు టిడిపి హయాంలోనే అనేక సంక్షేమ పథకాలు ఇచ్చామని నెల్లూరు సిటీ అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ, ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలు వైసీపీ ప్రభుత్వం పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. నెల్లూరు సిటీ నియోజకవర్గ పరిధిలోని 42వ డివిజన్ జెండావీధి షాదీమంజిల్‌లో నగర ముస్లీంమైనార్టీ ఆధ్వర్యంలో అట్టహాసంగా ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మాజీ మంత్రి, సిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణతో పాటు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్‌యాదవ్, నారాయణ విద్యాసంస్థల జీఎం విజయభాస్కర్‌రెడ్డిలతో అధికసంఖ్యలో ముస్లీంమైనార్టీ నాయకులు హాజరయ్యారు. ఇఫ్తార్ విందుకు విచ్చేసిన నారాయణకు నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. అనంతరం ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. తదనంతరం ముస్లీంసోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ జెండావీధి షాదీమంజిల్‌లో జరిగిన ఇఫ్తార్ విందులో దాదాపు ఐదు వేల మందికిపైగా ముస్లీంమైనార్టీ సోదరులు పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ షాదీమంజిల్‌లోకి వచ్చిన వెంటనే తనకు వైబ్రేషన్స్ వచ్చాయని తెలిపారు. గతంలో మేయర్‌గా అబ్దుల్ అజీజ్ ఉన్నప్పుడు తన సహకారంతో ఈ షాదీమంజిల్ నిర్మించడం జరిగిందని చెప్పారు. నిరుపేదల కోసం నిర్మించిన షాదీమంజిల్‌లో ఎక్కువ వ్యయం అవుతుందని తెలిసిందని, అయితే అందుకు ప్రత్యామ్నయంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గతంలో తాను మంజూరు చేయించిన మహిళా కళాశాలలో అనేక మంది చదువుకుని నేడు ఉన్నతస్థితిలో ఉన్నామని చెబుతుండడం సంతోషంగా ఉందని చెప్పారు. తన హయాంలో 5260 కోట్ల రూపాయల నిధులతో నెల్లూరును ఎంతో డెవలప్‌మెంట్ చేశానన్నారు. గతంలో తాను డైరెక్ట్‌గా మంత్రిని అయ్యాయని, ప్రస్తుతం ప్రత్యక్షంగా పోటీ చేస్తున్నారని, ఇందుకు ప్రజలు సహకరించి గెలిపిస్తే నెల్లూరును స్మార్ట్‌సిటీగా మారుస్తానని చెప్పారు. పెన్షన్ల విషయంలో వైసీపీ తీరును హేయమైన చర్య అని తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో వాలంటీర్ల సేవలను ఆపేశారని, కానీ అందుకు ప్రత్యామ్నయంగా అధికారుల చేత పింఛన్లు పంపిణీ చేసే మార్గం ఉన్నప్పటికీ... వైసీపీ వాళ్లు కావాలనే రాజకీయం చేస్తున్నారని తెలిపారు. కోర్టు ఎక్కడ కూడా ఇంటికి వెళ్లి పింఛన్లు ఇవ్వవద్దని చెప్పలేదన్నారు. అయితే టీడీపీపై చెడ్డపేరు తేవాలనే ఇలా రాజకీయనాటకాలు వైసీపీ వాళ్లు ఆడుతున్నారని మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని గెలిపిస్తే... అటు కేంద్ర, ఇటు రాష్ట్ర నిధులతో నెల్లూరును సస్యశ్యామలంగా మారుస్తామని హామీ ఇచ్చారు. అనంతరం వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ అత్యద్భుతంగా షాదీమంజిల్ నిర్మాణానికి శ్రీకారం చుట్టిన నారాయణను అభినందిస్తున్నట్లు తెలిపారు. వైసీపీ ప్రభుత్వం వృద్ధులను ఇబ్బంది పెడుతున్న తీరు సరికాదని హితవుపలికారు. ఎన్నికల నేపథ్యంలో వాలంటీర్లను పక్కన పెడితే... ఆ తీరును టీడీపీపై వేయాలని చూడడం సరికాదన్నారు. టీడీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే 4000 వేల రూపాయలను ఇదే వాలంటీర్లు... లబ్ధిదారుల ఇంటికి వచ్చి పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. వాలంటీర్లకు టీడీపీ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. మైనార్టీలకు తాను వ్యతిరేకమని అసత్యప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. మైనార్టీల సంక్షేమానికి తాను ఎంతగానో కృషి చేశానని చెప్పారు నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ తెలుగుదేశం, ఎన్డీఏ పార్టీలు కలిసి ఉన్నప్పుడు మైనార్టీల సంక్షేమానికి అనేక పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని చెప్పారు. మసీదుల మరమ్మతులకు గానీ, ముస్లీం ఆడపిల్లలకు గానీ, విరివిగా నిధులు మంజూరు చేయడం గానీ, చిరువ్యాపారులకు రుణాలను గానీ అన్నీ కూడా టీడీపీ, ఎన్డీఏ పార్టీలు కలిసి ఉన్నప్పుడే జరిగాయని గుర్తు చేశారు. దీని ద్వారా వేల మంది లబ్ధి పొందారన్నారు. కానీ వైసీపీ ప్రభుత్వం ఒక్కటంటే ఒక్క పనైనా చేశారా అని అబ్దుల్ అజీజ్ ప్రశ్నించారు. వైసీపీకి బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ముస్లీంమైనార్టీలకు అండగా నిలిచేది కేవలం టీడీపీయేనని స్పష్టం చేశారు.

# ఎన్డీఏ కూటమి వస్తేనే వాలంటీర్లకు న్యాయం

**- వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి**



**నెల్లూరు ( మేజర్ న్యూస్)** వాలంటీర్లను రెచ్చగొట్టడం ద్వారా ప్రస్తుత ప్రభుత్వం రాజకీయ లబ్ధి పొందాలని చూస్తోందని నెల్లూరు పార్లమెంట్ ఎన్డీఏ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి విమర్శించారు. సచివాలయ వ్యవస్థకు తెలుగుదేశం పార్టీ వ్యతిరేఖం కాదని, వైసీపీకి రాజకీయాలు చేసే వాలంటీర్లకు మాత్రమే టీడీపీ వ్యతిరేకమన్నారు. వచ్చే ఎన్డీఏ ప్రభుత్వం వాలంటీర్లకు తప్పకుండా న్యాయం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులే పింఛన్లు పంపిణీ చేయాలని, పూర్తి స్థాయి ఉద్యోగులు కాని వాలంటీర్లు కాదని ఎన్నికల సంఘం స్పష్టం చేసిందని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సచివాలయ ఉద్యోగుల ద్వారా పింఛన్లు పంపిణీ చేసే అవకాశం ఉన్నా.. ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. ఎన్టీ రామారావు రూ.35తో ఈ పింఛన్ పథకాన్ని ప్రారంభించారని, 2014లో చంద్రబాబు నాయుడు గారు సీఎం అయిన తర్వాత రూ.200 పింఛన్ ను రూ.2వేలకు పెంచారన్నారు. 2000 పింఛన్ ఇస్తూ అన్న క్యాంటీన్లు ప్రారంభించి రాష్ట్రంలోని నిరుపేదలకు కడుపునిండా అన్నం పెట్టిన పార్టీ తెలుగుదేశం అని గుర్తు చేశారు. ప్రతి పక్షాలను దూషించేందుకే వైఎస్సార్సీపీ పింఛన్ల పంపిణీని నిలిపివేసిందని అన్నారు. కాబట్టి వచ్చే ఎన్నికల్లో తప్పకుండా సైకిల్ గుర్తుపై ఓటు వేసి కూటమి అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

# నెల్లూరు రూరల్ వైసీపీ కి భారీ షాక్..

**- టీడీపీ లో చేరిన మాజీ కార్పొరేటర్ 26వ డివిజన్ వైసీపీ ఇంచార్జ్ మల్లెబోయిన వెంకటేశ్వర్లు యాదవ్**

**... పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించిన వీపీఆర్**

**నెల్లూరు (మేజర్ న్యూస్)**నెల్లూరు రూరల్ లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి షాక్ తగిలింది. మాజీ కార్పొరేటర్ 26వ డివిజన్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మల్లెబోయిన వెంకటేశ్వర్లు యాదవ్ తెలుగుదేశం పార్టీలో చేరారు. నెల్లూరు నగరంలోని వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నివాసంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో మల్లెబోయిన వెంకటేశ్వర్లు యాదవ్ తో పాటు దయాకర్ ముదిరాజ్, టిడిపిలో చేరారు. వారికి టిడిపి పార్లమెంటు అభ్యర్థి ప్రభాకర్ రెడ్డి పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారునెల్లూరు రూరల్ లో ఇంకా అనేక డివిజన్ల నుంచి చేరికలు ఉండబోతున్నాయని వీపీఆర్ తెలియజేశారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే



కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ మల్లెబోయిన వెంకటేశ్వర్లు యాదవ్ కు అన్ని రకాలుగా తగిన ప్రోత్సాహాన్ని ఇస్తామన్నారు

## నేటి నుండి సంగమేశ్వరుని బ్రహ్మోత్సవాలు ప్రారంభం..



**ద్వజారోహణ తో ఉత్సవాలు ప్రారంభం..**

సంగం పెన్నా నది ఒడ్డున వెలసియున్న జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ కామాక్షి దేవి సమేత సంగమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు నేటి నుండి ద్వజారోహణ తో ప్రారంభమయ్యాయి.పరశురాముడు తన తల్లి పాపపరిహారార్థం ప్రతిష్టించిన శివలింగం కావడంతో కోరిన కోర్కెలు తీరుతాయని భక్తుల నమ్మకం.ఇందుకోసం రాష్ట్ర,జిల్లా ల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని స్వామి అమ్మవార్లను దర్శించుకుంటారు. బ్రహ్మోత్సవాలకు ఆలయాన్ని అంగరంగ వైభవంగా విద్యుద్దీపాలతో ముస్తాబు చేశారు.

ప్రతీ ఏటా ఏప్రిల్ 5 నుండి 15 వ తేది వరకు బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయి. ఏప్రిల్ 5 వ తేది ద్వజారోహనతో ప్రారంభమయ్యి 6 వ తేది శేషవాహనం, 7 వ తేదీ అశ్వవాహనం, 8 వ తేదీ సింహవాహనం, 9 వ తేదీ పులి వాహనం,10 వ తేదీ రావణ సేవ,11 వ తేది నంది సేవ,12 వ తేది రథోత్సవం,13 వ తేది కళ్యాణం,14 వ తేది తెప్పోత్సవం,15 వ తేది ఏకాంత సేవ తో ఉత్సవాలు ముగుస్తాయి.బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర ,జిల్లా ల నలుమూలల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి స్వామి అమ్మవార్ల ను దర్శించుకుంటారు. ప్రతీ రోజు రాత్రి ప్రత్యేక అలంకరణలతో స్వామి అమ్మవార్ల గ్రామోత్సవం గ్రామ పుర వీధుల్లో అత్యంత వైభవంగా జరుగుతుంది.ఉత్సవాల్లో భాగంగా ఉభయకర్తలు ప్రత్యేక పౌరాణిక కార్యక్రమాలు చేపడతారు.ఉత్సవాలకు పలువురు దాతలు సహకారం అందించి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు కృషి చేస్తారు.

## రాముడుపాలెం, కుడితిపాలెం గ్రామాలని మోడల్ గ్రామాలుగా మారుస్తా:: వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**(సూర్యా మేజర్ న్యూస్ ఇందుకూరుపేట)**నెల్లూరు జిల్లా ఇందుకూరుపేట మండలం కుడితిపాలెం రాముడుపాలెం గ్రామాల్లో కోవూరు నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాలలో ప్రజల ద్వారా పలు సమస్యలను తెలుసుకున్నారు, ప్రభుత్వం వచ్చిన వెంటనే ఈ సమస్యలన్నిటినీ పరిష్కరించే దిశగా పని చేస్తానని తెలిపారు. అలాగే రాముడుపాలెం గ్రామంలో జన సంద్రోహం మధ్య గజమాలతో వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని సాదరంగా ఘన స్వాగతం పలికారు. సముద్రపు అంచున ఉన్న రాముడు పాలెం ఎర్రంకిదిబ్బకి చేరుకొని అక్కడ మత్స్యకారులతో వారు సమస్యలను అడిగి తెలుసుకుని, కచ్చితంగా పరిష్కరిస్తామని తెలిపారు. ముఖ్యంగా ఎంతో కాలంగా బస్సు సౌకర్యం లేని ఈ గ్రామానికి, బస్సు సౌకర్యం ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే వీధిలైట్లు కూడా లేని ఆ గ్రామానికి ప్రభుత్వం వచ్చిన వెంటనే అన్ని రకాల గ్రామాన్ని తీర్చిదిద్దతానని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, జనసేన నాయకులు గుడి హరికుమార్ రెడ్డి,సుధాకర్ రెడ్డి, మెట్ట శ్రీనివాస్ రెడ్డి, ఉదయ్ గౌడ్, తిక్కవరపు సుధాకర్ రెడ్డి, దేవిరెడ్డి రవీందర్ రెడ్డి, కొమిరిక సర్పంచ్ వసుంధరమ్మ, చేవూరు కళ్యాణ్ రెడ్డి, మెట్ట రమేష్ రెడ్డి, మరియు నాయకులు కార్యకర్తలు స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.